teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 91 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 24 జూలై 2024 | పేజీలు : 08 | వెల ` 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఎన్డిఏ ప్రభుత్వ మొదటి బడ్జెట్‌ను సమర్పించిన ఫైనాన్స్ మినిస్టర్

### పేదలు, మహిళలు, యువత, రైతులపై దృష్టి సారింపు

### 9 ప్రాధాన్యతలతో రూపొందించబడిన జాబితా



న్యూ ఢిల్లీ, జులై 23 (తీన్మార్ న్యూస్): ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో 2024–25 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి బడ్జెట్ ఇది. యూనియన్ బడ్జెట్ 2024–25 అందరికీ అవకాశాలను కల్పించడానికి తొమ్మిది ప్రాధాన్యతలను జాబితా చేసింది. ఈ ప్రాధాన్యతలు వ్యవసాయం, ఉపాధి మరియు నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి మరియు సామాజిక న్యాయం, తయారీ మరియు సేవలు,

మిగతా 2 లో



## కవిత అరెస్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

రాజకీయ కక్షతోనే నా కూతుర్ను జైల్లో పెట్టారంటూ ఆరోపనలు

.. వివరాలు 2లో



## గ్రూప్-1లో స్పోర్ట్స్ కోటా కింద సర్టిఫికెట్ వెరిఫికేషన్

### ఈ నెల 25న వెరిఫికేషన్ కు టిజీపీఎస్సి నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జులై 23 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1లో స్పోర్ట్స్ కోటా కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 25న వెరిఫికేషన్ చేయనుంది. 25న రాలేని వారికి 27న అవకాశం కల్పిస్తుంది. గ్రూప్-1 సర్వీస్‌లలో స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను క్లెయిమ్ చేస్తున్న అభ్యర్థులకు స్పోర్ట్స్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయనుంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం గుర్తింపు పొందిన ఆటలు/క్రీడలలో (ఫారమ్-1), ఒక అంతర్జాతీయ పోటీ/మల్టీ నేషనల్ పోటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు మాత్రమే గ్రూప్ - 1 పోస్టులకు క్రీడా రిజర్వేషన్‌ను క్లెయిమ్ చేయడానికి అర్హులుగా సూచించినట్లు సమాచారం.



# ఆదాయ పన్ను చెల్లింపుదారులకు టాక్స్ రిలీఫ్



### ఊరిస్తున్న కొత్త పన్ను విధానం

### మినహాయింపులపై పాత పన్ను విధానమే బెస్ట్..?

### కొత్త, పాత టాక్స్ విధానంలోని పన్ను శ్లాబుల్లో తేడాలు

న్యూ ఢిల్లీ, జులై 23 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లోని పన్ను శ్లాబుల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే చూడటానికి కొత్త పన్ను విధానం ఊరించేలా ఉన్నా సేవింగ్స్, హోమ్‌లోన్స్, ఎల్ఐసీ తదితర మినహాయింపులు కావాల్సిన వారికి మాత్రం పాత పన్ను విధానమే బెస్ట్ అంటున్నారు ట్యాక్స్ ఎక్స్‌పర్ట్స్. ఆదాయం 15 లక్షల



## రుణమాఫీపై రైతులలో గందరగోళం

### మాఫీ ప్రక్రియలో సందేహాల నివృత్తికై ఎదురుచూపులు

తెలంగాణ బ్యూరో, జులై 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంటరుణాల మాఫీ ప్రక్రియలో రైతుల సందేహాలను నివృత్తి చేసే వ్యవస్థ లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. రుణమాఫీ పొందిన రైతుల జాబితా తప్ప వ్యవసాయ శాఖ వద్ద మరే సమాచారం లేదు. రుణ మాఫీ అమలు ప్రక్రియలో తాజాగా వ్యవసాయశాఖను భాగస్వామిగా చేసిన ప్రభుత్వం వ్యవసాయాధికారి (ఏవో), వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈవో) లకు లాగిన్ ఇచ్చింది. రైతులు తమ క్లస్టర్ ఏఈవో

మిగతా 2 లో

## పీఎం జన్‌మన్ స్కీమ్ కింద గిరిజనులకు ఆర్థిక సాయం

### రాష్ట్రంలో 13వేల మంది గిరిజనులకు లబ్ధి

### ఒక్కొక్కరికి రూ.2.39 లక్షల నిధులు



.. వివరాలు 2లో



## అసెంబ్లీలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తాము

### శాసనసభలో నిలదీస్తాం.. ఒత్తిడి పెంచుతాం

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్, బీజేపీలకు చెరో ఎనిమిది ఎంపీ సీట్లు గెలిపిస్తే తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. రేపు పార్లమెంటులో కాంగ్రెస్ బీజేపీ ఎంపీలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో

మిగతా 2 లో



## భారత్‌లో పెరిగిన అటవీ విస్తీర్ణం

### సుమారు 2.66 లక్షల హెక్టార్ల ప్రాంతం పెరిగినట్లు ఎఫ్ఏవో రిపోర్టులో వెల్లడి

న్యూ ఢిల్లీ, జులై 23 (తీన్మార్ న్యూస్): భారత్‌లో అటవీ విస్తీర్ణం పెరిగింది. 2010 నుంచి 2020 వరకు దేశంలో సుమారు 2.66 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతం పెరిగినట్లు ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏవో) తన రిపోర్టులో పేర్కొన్నది. అటవీ శాతం పెరిగిన టాప్ 10 దేశాల్లో ఇండియా మూడవ స్థానంలో ఉన్నది. రిలీజైన రిపోర్టులో చైనా మొదటి స్థానంలో ఉన్నది. చైనాలో 1,937,000 హెక్టార్ల

మిగతా 2 లో

## విద్యా వ్యవస్థలో మార్పులు చేస్తున్నాం

### మూడోతరగతి వరకు గ్రామంలోనే పాఠశాల ఉంటుంది

ప్రతి పది గ్రామాలకు ఒక రెసిడెన్షియల్ స్కూల్

వాహనాల ద్వారా రవాణా సౌకర్యం ఏర్పాట్లు

ఒక్కో పాఠశాలకు రూ 80 నుండి 100 కోట్ల కేటాయింపుకు అంచన



2

## నీట్ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### ఎగ్జామ్స్ తిరిగి నిర్వహించాల్సిన అవసరం లేదని స్పష్టం

### కాపీ కొట్టిన విద్యార్థులపై చర్యలకు ఆదేశాలు



న్యూ ఢిల్లీ, జులై 23 (తీన్మార్ న్యూస్): నీట్ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. నీట్ యూజీ ఎగ్జామ్స్ తిరిగి నిర్వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కాపీ కొట్టిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని తెలిపింది. హజారీబాగ్, పాట్నాలో పేపర్ లీక్ అయింది. దేశమంతా పేపర్ లీక్ అయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. నీట్ పరీక్ష రద్దు చేస్తే 24లక్షల మంది

మిగతా 2 లో



## హెచ్ఎండీఏ పరిధి చెరువుల బఫర్ జోన్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులకు బఫర్ జోన్లను గుర్తించాలని గత ఏడాది జులైలో జారీ చేసిన ఆదేశాలు ఏ మేరకు అమలు చేశారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై ఈరోజు జరిగే విచారణలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పూర్తి వివరణ ఇవ్వాలని

మిగతా 2 లో

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణను విస్మరించారు : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024–25లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ తెలంగాణను పూర్తిగా విస్మరించారని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బడ్జెట్ రాజకీయ ప్రేరేపితమైందని, ప్రజల కోసం కాదని, బీజేపీ మిత్రపక్షాలు, జేడీయూ, టీడీపీలను ప్రసన్నం చేసుకునేందుకే

మిగతా 2 లో



## ఓయూలో స్మితా సబర్వాల్ ఫోటోలు దగ్ధం

### యూపీఎస్సీలో దివ్యాంగుల కోటాపై వ్యాఖ్యలకు తీవ్ర దుమారం

### స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై దివ్యాంగ విద్యార్థులు నిరసన వ్యక్తం



.. వివరాలు 2లో

# ఆదాయ పన్ను చెల్లింపుదారులకు "టాక్స్" రిలీఫ్

**మొదటి పేజీ తరువాయి**

రూపాయలకు పైబడి ఉన్నవారికి ఏ పన్ను విధానమైనా ఒక్కటేనని అభిప్రాయపడుతున్నారు. సేవింగ్స్, హోమ్‌లైన్స్, ఎల్ఐసీ తదితర మినహాయింపులు లేనివారికి, సీనియర్ సిటిజన్స్‌కు కొత్త పన్ను విధానం ఎంతో ప్రయోజకరమని వారు చెబుతున్నారు.

**కొత్త, పాత టాక్స్ విధానంలోని పన్ను శ్లాబుల్లో తేడాలు**

ప్రతీ ఉద్యోగి తెలుసుకోవాల్సిన ముఖ్యమైన పాయింట్లు ఇవే. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మూడో సారి అధికారం చేపట్టిన అనంతరం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ లో పన్ను విధానంలో కీలక మార్పులు తెచ్చారు. దీంతో ఉద్యోగులకు కొంత ఉపశమనం లభించింది. ముఖ్యంగా నూతన టాక్స్ సిస్టం ఎంపిక చేసుకున్న ఉద్యోగులకు కొత్త పన్ను శ్లాబులను నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అదే సమయంలో పాత టాక్స్ సిస్టం కూడా అందుబాటులోనే ఉంది. దీని ప్రకారం స్టాండర్డ్ డిడక్షన్ లిమిట్ ను రూ. 50 వేల నుంచి రూ. 75 వేల వరకూ పెంచారు. అలాగే కొత్త పన్ను విధానం స్లాబ్‌లలో పలు మార్పులు చేశారు, కొత్త పన్ను విధానంలో తక్కువ ఆదాయం కేటగిరీలోకి వచ్చే వారికి పలు రకాలుగా ఉపలబ్ది పొందే అవకాశం ఉంటుంది. అయితే పాత పన్ను విధానంలోని పన్ను చెల్లింపుదారులకు మాత్రం ఎలాంటి మార్పులు లేకపోవడంతో వారు నిరాశ చెందే అవకాశం ఉంది.

పన్ను శ్లాబ్‌లో ఈ మార్పు 4 కోట్ల మంది ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుంది. స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం కొత్త పన్ను విధానంలో ఉన్న వారికి మాత్రమే లభించే అవకాశం ఉంటుంది. అయితే పాత పన్ను విధానంలో, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి రూ.50,000 మాత్రమే ఉంటుంది. కొత్త పన్ను విధానంలో శాలరీ క్లాస్ పర్సనల్ ఆదాయపు పన్నులో రూ.17,500 ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ మార్పు వల్ల ప్రభుత్వం ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.29,000 కోట్ల ఆదాయాన్ని సైతం ప్రభుత్వం వదులుకోవాల్సి వస్తుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.







### కొత్త పన్ను స్లాబ్ రేట్లు

- 0 నుండి 3 లక్షల వరకు పన్ను లేదు
- రూ. 3 నుండి 7 లక్షల వరకు 5శాతం
- రూ. 7 నుంచి 10 లక్షలపై 10 శాతం
- రూ. 10 నుంచి 12 లక్షల వరకు 15 శాతం
- రూ. 12 నుంచి 15 లక్షలపై 15 శాతం

### పాత పన్ను స్లాబ్ రేట్లు

- సున్నా నుండి 300,000 వరకూ పన్ను లేదు.
- రూ 3 లక్షల నుండి రూ 6లక్షల వరకు 5 శాతం
- రూ. 6 లక్షల నుండి రూ. 9లక్షల వరకు 10 శాతం
- రూ 9 లక్షల నుండి రూ 12లక్షల వరకు 15 శాతం
- రూ 12 లక్షల నుండి రూ 15లక్షల వరకు 20 శాతం
- రూ. 15 లక్షల కంటే ఎక్కువ ఉంటే 30 శాతం

# విద్యా వ్యవస్థలో మార్పులు చేస్తున్నాం

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో మంచి వాతావరణం తెస్తామని, మూడోతరగతి వరకు అదే గ్రామంలో పాఠశాల ఉంటుందన్నారు భట్టి విక్రమార్క. అంగన్ వాడి అయాలతోపాటు విద్యాబోధన కోసం ప్రత్యేక టీచర్లు అని, ప్రతి పది గ్రామాలకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలానికి మూడు సమీకృత రెసిడెన్సిల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా 4వ తరగతి నుంచి రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు భట్టి విక్రమార్క. 10వ తరగతి వరకు పూర్తి ఉచిత విద్య అందిస్తామని ఆయన తెలిపారు. రాత్రికి అక్కడ ఉండలేని పిల్లలను ఇళ్లకు పంపేందుకు సౌకర్యాలు ఉంటాయని, వాహనాల ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం ఉంటుందని, ఒక్కో పాఠశాలకు రూ 80 నుండి 100 కోట్లు అంచనా వేస్తున్నామన్నారు. ఒక్కో పాఠశాలకు భూమి అందుబాటును బట్టి 25 ఎకరాల వరకు ఉంటుందని, బాసర ఐఐఐటీలో మాదక ద్రవ్యాలు దొరకడం దురదృష్టకరమన్నారు. దానిపైన విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కవిత అరెస్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కూతురు కవిత అరెస్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే నా కూమార్తెను జైల్లో పెట్టారని ఆరోపించారు. సొంత బిడ్డ జైల్లో ఉంటే కన్న తండ్రిగా నాకు బాధగా ఉండదా.. ఇక, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీ వీడటంతో బీఆర్ఎస్ క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్న వ్యాఖ్యలకు సైతం గులాబీ బాస్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి క్లిష్ట పరిస్థితులు ఏమి లేవని, ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొన్నటి వరకు నలుగురు ఎమ్మెల్యేలే ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా అని తిరిగి ప్రశ్నించారు. అధికారంలో కంటే అపొజిషన్‌లో ఉన్నప్పుడే ఎమ్మెల్యే బాగా ఎదుగుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా కాంగ్రెస్ పాలనపై పట్టు సాధించలేకపోయిందన్నారు. పాలనపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే పనిలోనే ఉన్నారని చురకలంటించారు. మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో శాంతిభద్రతలు ఎందుకు తప్పుతాయని నిలదీశారు. ఎక్కడో ఉన్న వారిని చేరదీసి మంచి నేతలను చేసి పదవులు ఇస్తే వాళ్లు మాత్రం పదవులు అనుభవించి పార్టీ వీడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వదిలి వెళ్లే వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని కేసీఆర్ పార్టీ శ్రేణులకు తేల్చి చెప్పారు.

# ఓయూలో స్మితా సబర్వాల్ ఫోటోలు దగ్ధం

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీలోని దివ్యాంగ విద్యార్ధులు ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఫోటోలను దగ్ధం చేశారు. తెలంగాణకు చెందిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ రెండు రోజుల క్రితం యూపీఎస్సీలో దివ్యాంగుల కోటాపై సంచలన వ్యాఖ్యలు చేయగా దీనిపై తీవ్ర దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓయూ ఆర్ట్స్ కళాశాల భవనం ముందు దివ్యాంగ విద్యార్థులు స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఆమె దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్మితా సబర్వాల్ పై పలు నినాదాలు చేస్తూ ఆమె ఫోటోలను దగ్ధం చేశారు. అంతేగాక ప్రభుత్వం ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా రెండు రోజుల క్రితం స్మితా సబర్వాల్ దివ్యాంగులకు గౌరవం ఇవ్వాల్సిందే అంటూనే అఖిల భారత సర్వీసుల్లో దివ్యాంగుల కోటా ఎందుకు అని ప్రశ్నిస్తూనే డెస్క్ లో ఉండే ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని అన్నారు. అలాగే ఒక పైలట్ గా దివ్యాంగులను తీసుకుంటారా అని, వైకల్యం ఉన్న సర్జన్ ను విశ్వసిస్తారా అని ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై ప్రస్తుతం తీవ్ర దుమారం రేగుతోంది. స్మిత సబర్వాల్ వ్యాఖ్యలపై దివ్యాంగుల ఐక్య సంఘాలు, దివ్యాంగులతో పాటు పలు రాజకీయ నాయకులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణను విస్మరించారు : మంత్రి ఉత్తమ్

**మొదటి పేజీ తరువాయి**

బడ్జెట్‌ను రూపొందించారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీహార్‌కు రూ.41,000 కోట్ల ఆర్థిక సాయం అందించగా, ఆంధ్రప్రదేశ్‌కు రూ.15,000 కోట్లు, పోలవరం ప్రాజెక్టు పూర్తికి నిధులు సహా ఇతర నిధులు వచ్చాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇది 11వ బడ్జెట్, కానీ కొత్త రాష్ట్రం కేంద్రం నిర్లక్ష్యం చేయబడింది. 2014 తర్వాత మొదటిసారిగా, బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం పేరుతో ప్రత్యేక అధ్యాయాన్ని పొందుపరిచారు, కానీ ఆర్థిక 58 పేజీలు, 14,692 పదాలున్న తన మొత్తం ప్రసంగంలో మంత్రి తెలంగాణ అనే పదాన్ని ప్రస్తావించలేదని అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం గురించి మాట్లాడినప్పుడు తెలంగాణ ప్రస్తావనను పూర్తిగా దాటవేయడాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ప్రత్యేక నిధులు ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించనప్పటికీ, తెలంగాణ పట్ల చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ మంత్రుల బృందం గత ఏడు నెలలుగా అన్ని మంత్రిత్వ శాఖలకు నిధులు ఇవ్వాలని కోరుతూ పలు దరఖాస్తులు సమర్పించామని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం పాలమూరు రంగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఎలాంటి హామీ ఇవ్వలేదనిపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు అప్పటి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఇచ్చిన హామీ మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్న ఆశతో తెలంగాణ ప్రజలు పదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీకి నిధులు, హైస్పీడ్ రైలు కనెక్టివిటీ, చట్టంలో చేసిన ఇతర వాగ్దానాలు అమలు చేయాలని అన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తర కోస్తాంధ్రలోని వెనుకబడిన ప్రాంతాలకు ఎంపిక చేసి గ్రాంట్లు మంజూరు చేశారని, అయితే తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల ప్రస్తావనను దాటవేయాలని నిర్ణయించుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో చేసిన హామీలు నెరవేరుతాయని భావిస్తున్నామని ఆయన అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా ఎనిమిది మంది బిజెపి ఎంపీలు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తగిన వాటాను పొందడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వనరులు, సంక్షేమ పథకాల్లో వాటా దక్కకుండా చేసిన కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర నిరాశ కలిగించిందని అన్నారు.

# ఎన్డిఏ ప్రభుత్వ మొదటి బడ్జెట్‌ను సమర్పించిన ఫైనాన్స్ మినిస్టర్



పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, పరిశోధన మరియు అభివృద్ధి మరియు తదుపరి తరం సంస్కరణలలో ఉత్పాదకత మరియు స్థితిస్థాపకత.

మంగళవారం లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యవసాయం, ఎంఎస్ఎంఈ లు, తయారీ మరియు మౌలిక సదుపాయాల రంగాలకు ఊతమిచ్చేందుకు పలు చర్యలను ప్రకటించారు. ఆర్థిక మంత్రి ప్రసంగిస్తూ, పేదలు, మహిళలు, యువత మరియు రైతులు ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించే ముఖ్యాంశాలు. ఉపాధి, నైపుణ్యం కోసం ప్రధానమంత్రి ప్యాకేజీని ఆమె ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఆవశ్యకతను గుర్తించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం బహుపాక్షిక అభివృద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని, రాష్ట్రానికి 15 వేల కోట్ల రూపాయలను ఏర్పాటు చేస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. బీహార్‌లో కొత్త విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని ఆమె చెప్పారు. మూలధన పెట్టుబడికి మద్దతుగా అదనపు కేటాయింపులు అందించబడతాయి మరియు బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల నుండి బాహ్య సహాయం కోసం బీహార్ ప్రభుత్వ అభ్యర్థనను వేగవంతం చేస్తామని ఆమె చెప్పారు. తరుణ్ కేటగిరీ కింద రుణం పొంది విజయవంతంగా చెల్లించిన పారిశ్రామికవేత్తలకు ముద్ర రుణాలను ప్రస్తుత 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచుతామని మంత్రి ప్రకటించారు. ఈ-కామర్స్ ఎగుమతుల హబ్‌ను పిపిపి మోడ్‌లో ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు. ఐదేళ్లలో కోటి మంది యువతకు 500 అగ్రశ్రేణి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర పథకాన్ని ప్రారంభించనుందని మంత్రి ప్రకటించారు. పారిశ్రామిక కార్మికులకు డార్మిటరీ తరహా వసతితో కూడిన అద్దె గృహాలు %ట్రా% విధానంలో సులభతరం చేయబడతాయి. దేశీయ ఉత్పత్తి మరియు కీలకమైన ఖనిజాల రీసైక్లింగ్ కోసం ప్రభుత్వం కీలకమైన మినరల్ మిషన్‌ను ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. 30 లక్షలకు పైగా జనాభా ఉన్న 14 పెద్ద నగరాల కోసం ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లను రూపొందించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.%ా%, 10 లక్షల కోట్ల రూపాయలతో ఒక కోటి పేద మరియు మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను పరిష్కరిస్తామని ఆమె ప్రకటించారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన నాలుగో దశను ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. మైనర్‌ల ఆర్థిక భద్రత కోసం ఎన్‌పీఎస్ (వాత్సల్య) పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. క్యాన్సర్ రోగులకు ఉపశమనం కలిగించేందుకు మరో మూడు ఔషధాలపై కస్టమ్ డ్యూటీలను మినహాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. బంగారం, వెండిపై కస్టమ్ డ్యూటీలను 6 శాతానికి, ప్లాటినంపై 6.4 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. నిర్దిష్ట ఆర్థిక ఆస్తులపై మూలధన లాభాల మినహాయింపు పరిమితిని సంవత్సరానికి 1.25 లక్షల రూపాయలకు పెంచాలని కూడా ఆమె ప్రతిపాదించారు. భారతీయ స్టార్టప్ వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఆమె అన్ని తరగతుల పెట్టుబడిదారులకు ఏంజెల్ పన్నును రద్దు చేయాలని ప్రతిపాదించింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను విషయంలో ఆర్థిక మంత్రి రెండు ప్రకటనలు చేశారు. కొత్త పన్ను విధానంలో, వేతన ఉద్యోగుల స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 వేల రూపాయల నుండి 75 వేల రూపాయలకు పెంచారు. పన్ను చెల్లింపుదారుల కోసం కొత్త పన్ను విధానం స్లాబ్ 0-3 లక్షలు - నిల్, 3-7 లక్షలు - 5 శాతం, 7-10- 10 శాతం, 10-12- 15 శాతం, 12-15- 20 శాతం మరియు 15- 30 శాతం కంటే ఎక్కువ.

# రుణమాఫీపై రైతులలో గందరగోళం

**మొదటి పేజీ తరువాయి**

లేదా మండల వ్యవసాయాధికారిని కలిసి ఆధార్ నంబర్ చెబితే రుణం మాఫీ అయ్యిందా.. లేదా అనే వివరాలను మాత్రం అందించే ఏర్పాట్లు చేశారు. ఒక వేళ రుణం మాఫీ కాని పక్షంలో ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే సమాచారం మాత్రం వ్యవసాయ శాఖ వద్ద లేదు. గతంలోనూ రుణమాఫీ కానివారి కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినా అది పూర్తిస్థాయిలో పనిచేయక పోవడంతో అనేక మందికి అర్హత ఉన్నా, రుణమాఫీ ఫలాలు దక్కలేదు. జిల్లాలో తొలి విడతలో రూ.లక్ష వరకు పంట రుణం మాఫీ చేయగా 44,469 మందికి రూ.228 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రెండో విడతలో రూ.1.50లక్షల వరకు, చివరి దశలో రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, తొలి విడతలోనే రూ.లక్ష వరకు బకాయి ఉన్న అనేక మందికి పంట రుణాలు మాఫీకానట్లు తెలుస్తోంది. తమకు రూ.లక్ష లోపు రుణం ఉన్నా జాబితాలో తమ పేర్లు లేవని కొంత మంది రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయానికి, బ్యాంకులకు వెళ్లి ఫిర్యాదు చేసినా ఎక్కడ కూడా సరైన సమాధానం దొరకడం లేదు. బ్యాంకుల నుంచి ప్రభుత్వం నేరుగా రైతుల వివరాలు, వారి బాకీ సమాచారాన్ని మాత్రమే సేకరించింది. రేషన్ కార్డును ఒకే కుటుంబంలోని రైతులు లబ్ది పొందుతున్నారా లేదా అని ప్రామాణికంగా తీసుకున్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటే వారి కుటుంబం మొత్తానికి రూ.2 లక్షల వరకు మాఫీ వర్తించాలి. కానీ ఒక్కరే కుటుంబ సభ్యుని పేరు జాబితాలో రావడం ఇతరుల పేర్లు లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పీఎం జన్‌మన్ స్కీమ్ కింద గిరిజనులకు ఆర్థిక సాయం

తెలంగాణ బ్యూరో, జులై 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఇండ్లు లేని గిరిజనులకు పీఎం జన్‌మన్ స్కీం కింద కేంద్రం ఆర్థిక సహాయం అందించనున్నది. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాల్లో 13,151 మంది గిరిజనులకు ఇండ్లు లేవని కలెక్టర్లు కేంద్రానికి రిపోర్ట్ ఇచ్చారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షల ఆర్థిక సాయం అందించనున్నదని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు చెప్తున్నారు. ఈ స్కీం అమలుపై ఇటీవల ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన మీటింగ్ కు రాష్ట్రం నుంచి హౌసింగ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. స్కీం అమలయ్యే నాటికి లబ్ధిదారుల సంఖ్య మరికొంత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. పదేండ్లుగా ఈ స్కీం కింద నిధులు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అధికారులు చెప్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేయనున్నది. ఈ నేపథ్యంలో పీఎం జన్‌మన్ స్కీం కింద 13వేల మంది గిరిజనులకు ఫండ్స్ వస్తే రాష్ట్రంపై కొంత ఆర్థిక భారం తగ్గుతుందని హౌసింగ్ శాఖ అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే పీఎం ఆవాస్ స్కీమ్ లో భాగంగా రూరల్ లో ఒక్కో ఇంటికి రూ.72 వేలు, అర్బన్ లో రూ.1.50 లక్షలు అందజేస్తున్నది. ఈ నిధులు కూడా ఇందిరమ్మ ఇండ్లకు అందనున్నాయి.

# భారత్‌లో పెరిగిన అటవీ విస్తీర్ణం

**మొదటి పేజీ తరువాయి**

మేర అటవీ విస్తీర్ణం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. ఆ తర్వాత రెండవ స్థానంలో ఆస్ట్రేలియా ఉన్నది. ఆస్ట్రేలియాలో 4,46,000 హెక్టార్ల మేర అటవీ ప్రాంతం పెరిగింది. టాప్ టెన్ దేశాల్లో చిలీ, వియత్నాం, టర్కీ, అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, రొమేనియా ఉన్నాయి. ఇండియాలో అటవీ విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి ప్రశంసలు కురిపించింది. నిర్వీర్యం అవుతున్న నేలల్లో ఇన్నోవేటివ్ పద్ధతుల ద్వారా భారత్ తన అటవీ విస్తీర్ణాన్ని పెంచుతున్నట్లు యూఎన్ తెలిపింది. చాలా వరకు దేశాల్లో అటవీ నిర్మూలన తగ్గినట్లు ఆ రిపోర్టులో తెలిపారు. ఇండోనేషియాలో 2021 నుంచి 2022 వరకు డిఫారెస్టేషన్ 8.4 శాతం తగ్గినట్లు పేర్కొన్నారు. బ్రెజిల్ లోని అమెజాన్ అడవుల్లోనూ 2023లో అటవీ నిర్మూలన 50 శాతం తగ్గినట్లు రిపోర్టులో తెలిపారు.

# అసెంబ్లీలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తాము

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడంతో మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. రాహుల్ గాంధీ తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడరా అని ప్రశ్నించారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై సీఎం రేవంత్ రాహుల్ గాంధీతో పార్లమెంటులో మాట్లాడించాలన్నారు. అలాగే ప్రధాని కార్యాలయం ముందు కాంగ్రెస్ ఎంపీలు ధర్నా చేయాలన్నారు. పార్లమెంటులో పోడియం దగ్గరకు వెళ్లి తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు నిరసన తెలపాలని సూచించారు. గతంలో కేంద్ర రాష్ట్రాల మధ్య సత్సంబంధాల కోసమే కేంద్రమంత్రులతో భేటీలు అన్న సీఎం రేవంత్ ఇపుడు ఏం చెబుతారని నిలదీశారు. ఇదే సందర్భంగా తెలంగాణలో ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలపై కూడా కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. శాసన మండలికి ప్రతిపక్ష నేతగా మధుసూధనచారిని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్పీఎల్పీ సమావేశంలో కేసీఆర్ తమకు అసెంబ్లీలో లేవనెత్తాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారన్నారు. ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో మిగిలిపోయిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు తాము అధికారంలోకి వచ్చాక చెల్లించామన్నారు. ఇది కాంగ్రెస్ పాలనా రాహిత్యం అని విమర్శించారు. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పుకొచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియలో జాప్యంపై శాసనసభలో నిలదీస్తామని చెప్పారు. రైతు భరోసా నిధుల పంపిణీలో ఆలస్యం చేస్తున్న ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. ఫిరాయింపులపై అసెంబ్లీలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తామని వివరించారు. పార్టీ అధినేత ముందస్తు అనుమతితోనే కొందరు ఎమ్మెల్యేలు ఈ రోజు సీఎల్పీ సమావేశానికి హాజరు కాలేదన్నారు. ఈ సందర్భంగానే మేడిగడ్డ పర్యటనపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 25న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మేడి గడ్డ పర్యటన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పాల్గొంటుందని తెలిపారు. జూలై 26 న మేడిగడ్డ కన్నెపల్లి పంప్ హౌజ్‌ను ఈ బృందం సందర్శిస్తుందని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా వరద నీరు అధికంగా ప్రవహిస్తోందని చెప్పారు. అలా లక్షల క్యూసెక్కుల నీరు గోదావరిలో వృధాగా పోతున్నా.. ఈ ప్రభుత్వం పంపుల ద్వారా నీళ్లు ఎత్తిపోయడం లేదు ఎందుకని ప్రశ్నించారు. ఈ పరిస్థితులను కళ్లకు కట్టినట్టుగా చూపించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు.

# నీట్ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**మొదటి పేజీ తరువాయి**

విద్యార్థులపై ప్రభావం చూపుతుందని వెల్లడించింది. బీహార్ కు చెందిన 155 మందికి లబ్ధి చేకూరిందని తెలిపింది. మద్రాస్ ఐఐటీ రిపోర్టు ను కూడా స్టడీ చేశాం నీట్ పరీక్ష నిర్వహణలో లోపాలున్నాయని ఉన్నత న్యాయస్థానం తెలిపింది. గత కొన్ని రోజులుగా నీట్ యూజీ పరీక్షల పేపర్ లీక్ పై దేశవ్యాప్తంగా దుమారం రేపింది. నీట్ యూజీ 2024 ఎగ్జామ్ పేపర్ లీక్ అయిందని దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. నీట్ వివాదంతో డైరెక్టర్ జరనల్ సుబోధ్ కుమార్ సింగ్ ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ పదవినుంచి తొలగించారు. నీట్ పరీక్షా విధానాలపై ఇస్రో మాజీ చీఫ్ నేతృత్వంలో ఓ కమిటీని కూడా నియమించారు. అంతేకాదు కేసు విచారణను సీబీకి అప్పగించారు. బీహార్, ఉత్తర ప్రదేశ్ లనుంచి ఈ కేసుతో సంబంధమున్న పలువురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో మంగళవారం నీట్ పరీక్ష రద్దుపై పిటిషన్లను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం నీట్ పరీక్ష తిరిగి నిర్వహించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది.

# హెచ్‌ఎండీఏ పరిధి చెరువుల బఫర్ జోన్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

**మొదటి పేజీ తరువాయి**



హెచ్ఎండీఏ కమిషనర్‌ను ఆదేశించింది. బఫర్ జోన్లను గుర్తించి నోటిఫై చేయాల్సి ఉందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. లేక్ ప్రొటెక్షన్ కమిటీకి ఇచ్చిన ఆదేశాల అమలు గురించి వివరాలు ఇచ్చేందుకు కాస్త గడువు కావాలని కోరారు. దీంతో చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్ తో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం పైవిధంగా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై సమగ్ర వివరాలతో కౌంటర్ వేయాలని మరోసారి స్పష్టం చేసింది. రామన్నకుంట చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ అక్రమ నిర్మాణలు చేస్తుంటే ఆఫీసర్లు పట్టించుకోవడంలేదని పేర్కొంటూ హ్యూమన్ రైట్స్ అండ్ కన్సూమర్ ప్రొటెక్షన్ సెల్ ట్రస్ట్ వేసిన పిల్‌పై విచారణ నేడు జరగనుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ప్రైవేట్ లో రిజర్వేషన్లు సాధ్యమేనా

భవిష్యత్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్‌రంగంపైనే ఆధారపడి ఉంది. ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల్లో కూరుకుపోవడం, ప్రైవేటురంగం వేగంగా విస్తరించడంతో ప్రభుత్వాలకు వచ్చే ఆదాయంలో కార్పొరేట్ పన్ను శాతమే ఎక్కువ. ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కూడా ఉపాధి కల్పన కోసం ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తున్నాయి. కంపెనీలు ఇచ్చే పన్నులతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. మరోవైపు ఎన్నికల్లో ప్రైవేటు సంస్థలు ఇచ్చే విరాళాలపై రాజకీయ పార్టీలు ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేట్ సంస్థల్లో స్థానిక రిజర్వేషన్ల అమలు సాధ్యమేనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రైవేటురంగంలోని పరిశ్రమల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై దాదాపు దశాబ్దకాలంగా పోరాటాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గుతున్న నేపథ్యంలో స్థానిక ఉద్యోగాలు స్థానికులకే దక్కాలన్న నినాదంతో పలు సంస్థలు పోరాటాలు చేశాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇది ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి కలిసి వచ్చింది. దీంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రైవేట్ పరిశ్రమలలో స్థానికులకు రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంది. దీనికి మంత్రిమండలి కూడా ఆమోదం తెలిపింది. స్థానికులకు ఉపాధి కల్పించే పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. తర్వాత 2023లో హరియాణా ప్రభుత్వం కూడా ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపింది. తర్వాత కోర్టు రద్దు చేసింది. తాజాగా కర్ణాటక కూడా ప్రైవేటు రిజర్వేషన్ల బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో సిద్ధరామయ్య సర్కార్ నిర్ణయం వాయిదా వేసింది. గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రైవేటులో స్థానికులకే రిజర్వేషన్లు కల్పించే ప్రయోగాలు చేశాయి. కానీ ఆశించిన ఫలితాలు పొందలేకపోయాయి. ప్రైవేట్ రంగంలోని పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎంప్లాయిమెంట్ ఆఫ్ లోకల్ క్యాండిడేట్స్ ఇన్ ఇండస్ట్రియల్/ ఫ్యాక్టరీస్ యాక్ట్ 2019 పేరుతో చట్టాన్ని కూడా తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాన్ని హైకోర్టులో సవాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సామరస్యపూర్వక వాతావరణంలో ఎటువంటి ఒతిళ్లు లేకుండా ప్రైవేట్ రంగంలో స్థానిక రిజర్వేషన్లు అమలు చేస్తామంటోంది. తర్వాత పెట్టుబడులను ఆకర్షించడానికి ఎటువంటి ప్రతిబంధకాలుండవని భావిస్తోంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలో అమలు చేసిన స్థానిక రిజర్వేషన్లను అక్కడి పరిశ్రమలు పెద్దగా పరిగణనలోకి తీసుకోలేదు. ప్రభుత్వాలు ఇస్తానన్న రాయితీలపై కూడా ఆసక్తి చూపలేదు. ప్రైవేట్ కంపెనీల లక్ష్యం లాభార్జనే. అందుకు కంపెనీలకు సమర్థమైన నైపుణ్యం ఉన్న మానవ వనరులు అవసరం. కంపెనీలు నైపుణ్యం, శిక్షణ ఉన్నవారినే ఎంపిక చేసుకుంటాయి. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీల కోసం తమ లాభార్జన లక్ష్యాన్ని పణంగా పెట్టవు. నైపుణ్యం లేని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వవు. ఇది ఇప్పటికే పలు రాష్ట్రాల్లో నిరూపితమైంది. ఉద్యోగుల సామర్థ్యాన్ని సెల్ఫ్ అప్రైజల్, సూపర్వైజరీ నివేదికల ద్వారా కంపెనీలు నిరంతరం పరీక్షిస్తుంటాయి. కంపెనీలో పనిచేసే ఒక ఉద్యోగి లేదా ఒక టీం లాభాలకు ఎంత వరకు ఉపయోగపడతారని మాత్రమే యాజమాన్యాలు ఆలోచిస్తాయి. ఈ విషయంలో ఏమాత్రం వెనుకబడినా.. పొపాటు చేసినా.. పనితీరు అంచనాల మేరకు లేకపోయినా నిర్దాక్షిణ్యంగా ఉద్యోగం నుంచి తొలగిస్తాయి. ఇక ప్రభుత్వాలు స్థానిక రిజర్వేషన్లు అమలు చేయడం వలన పెట్టుబడులపై ప్రభావం ఉంటుందని పారిశ్రామిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కంపెనీలకు సమర్థులైన, సంబంధిత సాంకేతికతలో అనుభవం, నైపుణ్యం ఉన్న ఉద్యోగులు అవసరమవుతారని, స్థానిక రిజర్వేషన్ కారణంగా అలాంటి అవకాశాలు దూరమవుతాయని పేర్కొంటున్నాయి. తద్వారా ఆర్థికంగా నష్టం జరుగుతుంది. ఈ నేపథ్యంలో స్థానిక కోటా గురించి ఆలోచించవు. స్థానిక రిజర్వేషన్ల విధానం తమ లక్ష్య సాధనకు, అభివృద్ధికి ఆటంకమని కంపెనీలు భావిస్తాయి. ఈ విధానం అమలు చేసే యంత్రాంగం పని మరింత క్లిష్టతరమవుతుంది. దీంతో పెట్టుబడులు వెనక్కువెళ్లే అవకాశం ఉంటుంది. స్థానిక రిజర్వేషన్ల కారణంగా ప్రాంతీయ విద్వేషాలు తలెత్తే అవకాశం ఉంది. మహారాష్ట్రలో అమల చేసిన రిజర్వేషన్ల కారణంగా ముంబైలో లోకల్స్, నాన్ లోకల్స్ మధ్య హింసకు కారణమయ్యాయి. స్థానిక రిజర్వేషన్ల కారణంగా ఉప ప్రాంతీయ విద్వేషాలు కూడా రగిలే అవకాశం ఉంటుంది. స్థానిక రిజర్వేషన్లలో రాష్ట్రమంతా ఒకే జోన్‌గా ఉంటుంది. ఆయా ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో ఉన్న ఉద్యోగాలు ఆ ప్రాంతవాసులకే ఇవ్వాలని డిమాండ్ రావచ్చు. దీంతో ఇప్పటి వరకు అమలు చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ హరియాణా రాష్ట్రాల్లో ప్రైవేట్ రంగంలో స్థానిక రిజర్వేషన్లు కాగితాల మీదే మిగిలిపోయాయి. గతేడాది హరియాణాలోని మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ప్రైవేటు సంస్థల్లో 75 శాతం రిజర్వేషన్లను పంజాబ్?హరియాణా హైకోర్టు కొట్టివేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. హరియాణాలోని ప్రయివేటు సంస్థల్లో నెల జీతం రూ.30 వేల కన్నా తక్కువగా ఉన్న ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం హరియాణా స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ లోకల్ క్యాండిడేట్స్ చట్టం చేసింది. స్థానికత సర్టిఫికెట్‌గానీ, స్థానిక నివాసం సర్టిఫికెట్‌నుగానీ సమర్పిస్తేనే ఉద్యోగాలకు పరిశీలించాలని నిబంధన విధించింది. దీనిపై ప్రైవేటు కంపెనీల యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు ప్రయివేటు సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడింది. ప్రైవేటు రిజర్వేషన్ చట్టాని కొట్టేసింది.

# గిరిజన సంఘం జిల్లా చైతన్య సదస్సును జయప్రదం చేయండి

### జూలై 30, 31న మండల కేంద్రంలో సదస్సు పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలి



పాలకవీడు, జూలై 23 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా గిరిజన సంఘం చైతన్య సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ పాలకవీడు మండల కేంద్రంలో గిరిజన ముఖ్య నాయకులతో మాట్లాడిన అనంతరం సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా గిరిజన సంఘ చైతన్య సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభ్యున్నతి కొరకు చట్టసభలలో ఆమోదించిన చట్టాలను ఉపకార పథకాలు ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరిపించుకునే విధంగా తెలంగాణ గిరిజన సంఘం కార్యకర్తలను గిరిజన యువకులను చైతన్యం చేయడం కొరకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్ని గిరిజన సంఘాలు ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని పోడు భూముల రైతుల ఉద్యమం చేసిన ఫలితంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా 4,50,000 ఎకరాలకు హక్కు పత్రాలను సాధించుకోగలిగాం కానీ సూర్యాపేట జిల్లాలో 4200 ఎకరాలకు గిరిజనులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 83 ఎకరాలకు మాత్రమే భూములకు పట్టాలిచ్చిందని వారు ఆవేదన చెందారు ఇంకా 4 0 117 ఎకరాలను గత 40 సంవత్సరాలుగా పోడు భూమిని సేద్యం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఇంకా పట్టాలి ఇవ్వలేదని గతంలో ఈ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పాలుపంచుకుందని అధికారుల్లోకి వచ్చిన వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ గిరిజన రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు హుజూర్నగర్ నియోజకవర్గంలో మఠంపల్లి చింతలపాలెం పాలకవీడు మేళ్లచెరువు మండలాల్లో సుమారు 2500 ఎకరాల పోడు భూములను సేవ్యం చేసుకుంటున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిస్తామని వాగ్దానం చేశారని వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా స్థానిక సిమెంటు పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కనీస సర్వీసు మూడు సంవత్సరాలకే పర్మినెంట్ చేయాలని పరిశ్రమ యాజమాన్యాలకు గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని వారు అన్నారు హక్కులు అడిగి పొందే బిక్ష కాదని పోరాడి సాధించుకోవాలని తమ జీవితాలే పాఠాలుగా ఆదర్శవంతమైన జీవితాలు గడిపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొమరం భీమ్ తాను నాయక్ వారసత్వంతో తెలంగాణ గిరిజన సంఘం భవిష్యత్తు పోరాటాలకు ఈ జిల్లా సదస్సులో చర్చించడం జరుగుతుందని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని కావున జులై 30 31న మఠంపల్లి మండల కేంద్రంలో జరుగు సూర్యాపేట జిల్లా గిరిజన సంఘ చైతన్య సదస్సుకు ప గిరిజన యువకులు విజ్ఞానవంతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి గిరిజన సంఘ నాయకులు బానోతు రాజనాయక్ భూక్య శంకర్ నాయక్ మాలోత్ నాగేశ్వరరావు లావూరి రాజు నాయక్ సైదా నాయక్ బాణావత్ ప్రత్యా నాయక్ హతి రామ్ నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



పెబ్బేరు, జూలై 23 ( తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన డివై ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ భాస్కర్ గత వారం పెబ్బేరులో జరిగిన రైతు సంబరాల్లో న్యూస్ కవర్ చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి కాలుకు ప్యాచర్ కావడం జరిగింది. దీంతో ఆయనకు ఆర్థిక సహాయం చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్ ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం నిర్వహించి సభ్యుల దృష్టికి తెచ్చారు. మానవతా దృక్పథంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి బాలవర్ధన్ సూచన మేరకు ప్రెస్ క్లబ్ సభ్యులు తమకు తోచిన విధంగా చందాగా వేసుకొని 12వేల రూపాయల నగదును మంగళవారం ఆస్పత్రికి వెళ్లి భాస్కర్ కు అందజేశారు. ఆపదలో ఆదుకున్న మీడియా మిత్రులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నారా శ్రీనివాసులు, పరుశరాం, మందడి చిరంజీవి, రాజేంద్రప్రసాద్, అతీఖ్ పాషా, మంద రాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మొండి చేయి చూపిన కేంద్రం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదవ్



జవహర్ నగర్, జులై 23 ( తీన్మార్ ప్రతినిధి ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, తెలంగాణ ప్రజలు బీజేపీకి 8ఎంపీ సీట్లు కట్టబెడితే కేంద్రంలోని బీజేపీ తెలంగాణకు గుండుసున్నా ఇచ్చిందని ఎద్దవ చేశారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ జవహర్ నగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు కనిపిస్తుందని, తెలంగాణకు మొండిచేయి చూపడం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణకు రెండు కేంద్రమంత్రి పదవులు కట్టబెట్టిన తెలంగాణ అభివృద్ధి కోసం బడ్జెట్ పెట్టకపోవడం దుర్మార్గమని, బీజేపీ ఎంపీలు ప్రజల్లో ఎలా తిరుగుతారని, అడుగడుగునా నిలదీస్తారని పేర్కొన్నారు.

# బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



చెన్నారావుపేట, జులై 23 (తీన్మార్ న్యూస్): చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 38మంది పదవతరగతి విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున భౌతిక రసాయన శాస్త్రం మెటీరియల్ పంపిణీ చేసినట్లు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పులి దేవెందర్, పిన్నింటి బాలాజీ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం తేజావత్ జయ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ కనబరుచాలని, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున గతంలో పాలిటెక్నిక్ పరీక్ష రాసిన విద్యార్థులకు పులి దేవేందర్, పిన్నింటి బాలాజీ రావు, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారని తెలిపారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సేవలను హెచ్‌ఎం జయ కొనియాడారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు, ఇదే గ్రామం ఉప్పరపల్లి కి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కావడం, వ్యవస్థాపకసభ్యులుగా ఉప్పరపల్లి పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీ రావు ఉండడం సంతోషకరమని హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, మొగిలి, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె.మాధవి, రమాదేవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

# గుడుంబా తయారీదారులకు అవగాహనా సదస్సు

### పాల్గొన్న ఆర్డిఓ, ఏసిపీ, ఎక్సైజ్ పోలీసులు



పరకాల, జులై 23 (తీన్మార్ న్యూస్): పరకాల ఎంఎమ్మెల్యే సూచనల ప్రకారం మంగళవారం పరకాల, నడికుడా మండలాలకు చెందిన గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం దారులకు అవగాహనా సదస్సు పరకాల పోలీస్ స్టేషన్ నందు ఆర్డిఓ డా. కె.నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం దారులందరిచేత ఇకపై చేయనని ప్రమాణం చేయించడమే కాక, ఇకపై చేసినచో చట్టపరమైన చర్యల తో పాటుగా ప్రభుత్వం నుండి లభించే అన్నిరకాల సదుపాయాలు (కరెంట్, నీళ్లు, రేషన్), ప్రభుత్వం నుండి పొందుతున్న సంక్షేమ పథకాలు (పెన్షన్, గృహ లక్ష్మి వంటి అభయ హస్తం స్కీం) నిలుపుదల చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని వారివద్దనుండి ఒప్పంద పత్రాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కె. నారాయణ ఆర్డిఓ, కిషోర్ కుమార్ ఏసీపీ, నర్సింహాస్వామి మున్సిపల్ కమీషనర్, ఆంజనేయులు ఎంపీడీఓ పరకాల, సత్యనారాయణ ఏఈ, పి. తాతాజీ ఎక్సయిజ్ సిఐ, రమేష్ ఎస్ఐ, వై. జ్యోతి ఎస్ఐ, డి. సులోచన ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

### కాంటెస్టేడ్ ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్



వనపర్తి, జులై 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మంగళవారం పత్రికా విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగహన కలిగించాలని కోరారు. మైనర్స్ బైక్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్ పార్కింక్ లోడింగ్ అన్ లోడింగ్ గూడ్స్ మరియు వాణిజ్య రవాణా వాహనాదారులకు ఓవర్ స్పీడ్ వంటి అంశాలపై ట్రాఫిక్ సిగ్నల్స్ డైరెక్షన్ సింబల్స్ పై ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి కోరారు. డ్రైవింగ్ టెస్ట్ లో ప్రాపర్ వేకిల్ పేపర్స్, అర్హులైన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ ఉండేలా చూడాలని అండర్ అప్రూవల్ ఉంటే మళ్ళీ టెస్ట్ నిర్వహించిన తరువాత గుర్తింపు మంజూరు చెయ్యాలని కోరుకుంటూ పోలీస్ పబ్లిక్ సేఫ్టీ పై దృష్టి సాగించి అవగాహన కల్గిస్తే రోడ్డు ప్రమాదాలు కొంత వరకైనా అరికట్టే అవకాశం ఉందని దీనికి పోస్టర్, రేడియో, న్యూస్ మీడియా ద్వారా ప్రజలకు చేరుకునేల చెయ్యాలని కోరారు.

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి



ఆత్మకూర్, జులై 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పోచమ్మ తల్లి మమ్ములను దీవించు అంటూ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు పండుగ వేడుకలు మండల కేంద్రం లోని మూలమల్ల స్థానిక పట్టణ కేంద్రంలో ఘనంగా జరుపుకు న్నారు. స్థానిక పట్టణ కేంద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయా నికి రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. పోచమ్మ తల్లిని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ కుటుంబ సమేతంగా బోనాలు సమర్పించి తమ మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరారు. పోచమ్మ తల్లికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆత్మకూరు మున్సిపాలిటీ మరియు వివిధ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కలెక్టరేట్ లో ఉద్యోగి గుండెపోటుతో మృతి

మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఓ ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందాడు. సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మోహన్ రాజ్ అనే 55 ఏళ్ల వ్యక్తి యధావిధిగా ఈ ఉదయం డ్యూటీ కి వచ్చారు. అయితే తన ఛాంబర్ ఎదుట ఉన్న డోర్ వద్ద నిలుచున్న ఆయన ఉన్నట్టుండిగా కిందపడిపోయిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. గుండెపోటుతో మృతి చెందినట్టు సీసీ కెమెరాల రికార్డు అయిన దృశ్యాలను బట్టి స్పష్టమవుతుంది. అయితే నేడు మోహన్ రాజుకు ట్రాన్స్ఫర్ కాగా.. పూర్తి బాధితులు అప్పగించి వెళ్లాల్సి ఉంది. ఇంతలోనే గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు రోదనలతో మిన్నంటాయి. ఆయన కుమారుడు, కూతురు మోహన్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయం వద్ద వదిలిపెట్టి వెళుండగా, ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కార్యాలయ సిబ్బంది మోహన్ రాజ్ చనిపోయిన విషయం వారికి చెప్పడంతో వెనుతిరిగి వచ్చిన కుమారుడు, కుమార్తె తండ్రిని చూసి రోదించడం అక్కడి ఉద్యోగులను కలచివేసింది.

# బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

**నాయకుల, అధికారుల మనసు మార్చాలి**

**ప్రజా సమస్యలు తీర్చే విధంగా మార్పు తేవాలి**

**: అఖిలపక్ష ఐక్యవేదిక**




వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, జూలై 23 (తీన్మార్ న్యూస్): వనపర్తిలోని పలు సమస్యలపై అధికారులకు ప్రజాప్రతినిధులకు సంవత్సరాలుగా వినతి పత్రాల ద్వారా విన్నవించుకున్నా వారు సమస్యలపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాన్ని ఖండిస్తూ ఈ వినతి పత్రనీ విన్నవించుకుంటున్నాము. పాలిటెక్నిక్ కళాశాల భవనం మరమ్మత్తులు, పాత బస్టాండ్ ఓపెన్ చేసి అక్కడున్న పూల షాపు వారికి జీవనోపాధి కల్పిస్తూ. మిగిలిపోయిన రోడ్డు వెడల్పు చేయాలని, అవినీతి అక్రమాలు చేస్తున్న అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని, అప్పనంగా మున్సిపల్, మరియు హాస్పిటల్ కు సంబంధించిన పాత సామాన్లు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం విలేకరుల సమక్షంలో వినతి పత్రాన్ని విన్నవించుకోవడం జరుగుతున్నదనీ, అలాగే వర్గ విభేదాలతో అభివృద్ధి కుంటి పడుతుందని వాటిని కూడా నివారించి ఏకతాటిపై వచ్చి అభివృద్ధికి పాటుపడాలని లేని ఎడల ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి మరియు హైకోర్టుకు పిల్ వేస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. అన్ని కుల సంఘాలతో అన్ని పక్షాలతో మాట్లాడిన తర్వాత ఆగస్టు 15 తర్వాత నిర్ణయం తీసుకుని పై పనుల మొదలు పెట్టకుంటే ధర్నాలు దీక్షలు చేపడతామని ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తో పాటు టీ.జే.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కొత్త గొల్ల శంకర్, సిపిఐ నాయకులు రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌని కాడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్యలతో రుణమాఫీకి అడ్డంకులు

**అయోమయంలో పిఏసిఎస్లలో రుణం తీసుకున్న రైతులు**

**రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య అంటున్న అధికారులు**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అధికారంలోకి రావడానికి ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రాష్ట్రంలో లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్న రైతులందరికీ రైతు రుణమాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 2018 నుండి 2023 డిసెంబర్ వరకు లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతుల జాబితా విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడవకముందే రుణమాఫీ చేశారంటూ రైతులందరూ గ్రామాల వారీగా సంబరాలు చేసుకున్నారు. అయితే ఈ సంబరాలలో రైతుల ఆనందం ఎక్కువసేపు నిలవలేకపోయింది దానికి కారణం సాంకేతిక కారణాల వల్ల కొన్ని బ్యాంకులలో రైతులకు రుణమాఫీ కాకపోవడమే అని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని సంబంధిత బ్యాంకులకు ఆయా బ్యాంకులలో రుణం పొంది అర్హులైన రైతుల జాబితాను అందించారు. ప్రభుత్వం ఇచ్చిన జాబితాల ప్రకారం సంబంధిత బ్యాంకులు జాబితాలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నారు. కానీ పిఎసిఎస్ కు సంబంధించిన బ్యాంకులలో మాత్రం అర్హులైన రైతులందరి పేర్లు కాకుండా కొందరి పేర్లు మాత్రమే రావడంతో జాబితాలో పేర్లు రాని రైతులందరూ అయోమయంలో పడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీ నిబంధనల ప్రకారం అర్హులైన తమ పేర్లు రుణమాఫీ పొందిన రైతుల జాబితాలో రాకపోవడంతో అయోమయానికి గురి అయిన రైతులు సంబంధిత పిఎసిఎస్ బ్యాంకు అధికారులను ప్రశ్నిస్తున్నారు. రుణమాఫీ జాబితాలో పేర్లు రాని రైతుల ప్రశ్నలకు స్పందించిన బ్యాంకు అధికారులు సాంకేతిక లోపంతో కొందరి పేర్లు రాలేదని ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని అదేవిధంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా దాదాపు నాలుగువేల మంది రైతుల కు రుణమాఫీ సాంకేతిక లోపాల కారణంగా జరగలేదు అని అధికారులు మంగళవారం విలేకరుల సమక్షంలో సమాధానం చెప్పుకొచ్చారు. ఈ సమస్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు దృష్టిలో చేర్చమని త్వరలోనే సమస్యకు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని పెద్దమందడి (పీఏసీఎస్) సింగిల్ విండో అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. పెద్దమందడి పిఎసిఎస్ లో రుణం తీసుకున్న 2600 మంది రైతులు అర్హులుగా గుర్తిస్తూ ఉన్నతాధికారులకు పంపించామని కానీ సాంకేతిక కారణాల వల్ల అందులో కేవలం 828 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని తెలిపారు. తమ సొసైటీలో అర్హులైనప్పటికీ రుణమాఫీ జరగకుండా మిగిలిపోయిన రైతులందరికీ రుణ మాఫీ జరిగే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అర్హులైనప్పటికీ రుణమాఫీ జరగకపోతే రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో లేదా సింగిల్ విండో అధికారులను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈఓ జగదీశ్వర్ రెడ్డి, మండల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఆయా మండలాల్లో రైతు భీమాకై దరఖాస్తులు చేసుకోండి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ ప్రకటన విడుదల**

ములుగు, జులై 23 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా రైతులకు రైతు బీమా దరఖాస్తు కొరకు మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసు కోగలరని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కావల్సిన పత్రాలు**

దరఖాస్తు ప్రారం.
బీమా పొందవల్సిన రైతు
పట్టాపాసు బుక్.
రైతు ఆధార్ కార్డ్.
నామిని ఆధార్ కార్డు

**అర్హతలు :**

18-59 సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి.
జూన్, 28, 2024లోపు పెట్టా పాస్ బుక్ జారి చేయబడిన రైతులు అర్హులు.
14 ఆగస్టు 2006 నుండి 14 ఆగస్టు 1965 మధ్య జన్మించిన రైతులు అర్హులు.
కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ఆగష్టు 5 లోపు దరఖాస్తు చేసుకోగలరు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న రైతులు మార్పులు ఏమైన వుంటే సంబందిత వ్యవసాయ విస్తరణ అదికారికి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసు కోగలరని జిల్లా కలెక్టరు ఆ ప్రకటనలో కోరారు.

# స్మిత సభర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

**మీసాల ఉపేందర్**



పాలకవీడు, జూలై 23 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా ఉన్న దివ్యంగుల మనోభావాలు దెబ్బతినేలా కామెంట్ చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై ఆర్పిడి 2016 చట్టం ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి,ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని విజెఎసి జిల్లా అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ సివిల్స్ సర్వీసెస్ నియామకాల్లో దివ్యంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అవసరం లేదని రాజ్యాంగాన్ని ధిక్కరించిన ఆమె రాజ్యాంగం కల్పించిన ఉన్నత ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ఎవరు కూడా రిజర్వేషన్ కోసం దివ్యంగులు కారని, వైకల్యం శక్తి సామర్థ్యాల మీద ప్రభావితం చూపదని శాస్త్రవేత్తస్టీఫెన్ హాకింగ్, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి, సుధాచంద్రన్,లూయిస్ బ్రెయిలీ, సురేష్ అద్వానీ, రామభద్రచర్యా, లాంటి ఎంతో మంది దివ్యాంగులు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించి నిరూపించారని వారందరి జీవిత చరిత్రలు తెలుసుకొవాలని సూచించారు. ఐఎఎస్ గా సుధీర్ఘ అనుభవం ఉన్న అధికారి దివ్యాంగుల మనోభావాలు దెబ్బతినేలా కామెంట్ చేస్తే దివ్యంగులు ఎంతగా బాధ పడుతారో ఆలోచించకుండా మాట్లాడటం, సమర్థించుకోవడం ఆమె విజ్ఞతకే వదిలివేస్తున్నామని, స్మిత సబర్వాల్ వెంటనే తన మాటలు వెనక్కు తీసుకొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# కార్పొరేట్ హెయిర్ సెలూన్ ను వ్యతిరేకిస్తూ నిరసన

**- నాయి బ్రాహ్మణుల పొట్ట కొట్టొద్దు**

**- కార్పొరేటర్ సెలూన్ ను ఏర్పాటు చేయొద్దని**

**- సంఘమ్ ఆధ్వర్యంలో సమావేశం**

**- సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గొట్టపర్తి శ్రీకాంత్**



నేరేడుచర్ల, జూలై 23 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలోని మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ హెయిర్ సెలూన్ ను వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాయి బ్రాహ్మణ సూర్యపేట జిల్లా అధ్యక్షులు గొట్టపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ నేరేడుచర్లలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తూ వృత్తిపరంగా హెయిర్ సెలూన్ ను నాయి బ్రాహ్మణ కుటుంబీకులు నిర్వహిస్తున్నారని వారి యొక్క వృత్తికి ఆటంకం కలిగిస్తూ గత కొంతకాలంగా ఇతర కులాలకు చెందిన వారు కార్పొరేటర్, హెయిర్ సెలూన్ ను ఏర్పాటు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కార్పొరేటర్ హెయిర్ సెలూన్ వలన వృత్తిపరమైన నాయి బ్రాహ్మణలకు తగినంత పని లేక ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతుందని చిత్తశుద్ధితో తక్షణమే ఇతర కులాలవారు ఇట్టి వృత్తిని మానుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణలలో ఆర్థికంగా బలపడిన వారు కూడా కార్పొరేట్ హెయిర్ సెలూన్ మాన్కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఇటుకూరి నాగరాజు, ఉపేందర్, రమేష్, నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవా అధ్యక్షులు మొగరాల వాసు, గౌరవ అధ్యక్షులు మొ గరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కాపర్తి శీను, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణ, కార్యదర్శి మేడిపల్లి నాగయ్య, కోశ అధికారి. పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి, కాపర్తి యాదగిరి, ఉదయ్, రాంప్రసాద్ తిరుమలగిరి నాగేశ్వరరావు, తిరుమలగిరి నాగయ్య, మోగరాల సుందర్, కాపర్తి యాదగిరి, కాపర్తి వరుణ్, సమ్మెట వెంకన్న, పేరూరి సైదులు, పేరూరి నాగయ్య, మోగరాల మల్లయ్య ,నాగరాజ్, సతీష్, తిరుమలగిరి ఉపేందర్, కార్తీక్, శివ, హరీష్ సాలయ్య, శివ, నాగరాజు, తిరుమలగిరి వెంకన్న, వీరబాబు, నాగేల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి మమ్ములను దీవించవమ్మా

**- ఆత్మకూరులో ఘనంగా పోచమ్మ తల్లి పండుగ**

**- పోచమ్మ తల్లిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



ఆత్మకూరు, జులై 23 (తీన్మార్ న్యూస్): అమ్మ పోచమ్మ తల్లి మమ్ములను దీవించు అమ్మ అంటూ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ వేడుకలను మంగళవారం ఆత్మకూరు మండలం మూలమల్ల, దేవరపల్లి, పిన్నంచెర్ల, ఖానాపూర్ ఆయా గ్రామాలలో మరియు స్థానిక మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి దేవాలయం రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్తు దీపాలతో అలంకరణ చేశారు. ఆలయం ప్రాంగణం మొత్తం యాపాకుతోరణంతో ముస్తాబు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ మరియు వివిధ గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ ప్రజలను పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని స్థానిక ఎలక్షన్లో అధిక మెజార్టీతో గెలిపించాలని మొక్కులు దేవాలయంలో అమ్మవారికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు చేశారు. తదుపరి యాదవ మహిళలు ఇంటి నుంచి గంపలో అంబలి ని ఊరేగింపుగా దేవాలయం వద్దకు తీసుకొని వచ్చి అక్కడ ఐదు చుట్లు ప్రదర్శనలు చేసి దేవాలయం ముందు అంబలిని నైవేద్యం సమర్పించారు. ఆ అంబలిని యాదవ సోదరులు తీసుకొని పోయి వారి వారి వ్యవసాయ పొలాల వద్ద ఉన్న గొర్రెల పై చల్లారు. అలా చేస్తే గొర్రెలకు ఎటువంటి వ్యాధులు రాకుండా ఉంటాయని వారి నమ్మకం. తదుపరి మహిళలు కొత్త బట్టలు ధరించి బోనపు కుండలను రంగురంగులతో తీర్చిదిద్ది తలపై పెట్టుకుని ఊరేగింపు పెద్ద బోనం కుండ వెంబడి పోచమ్మ ఆలయం వద్దకు చేరుకున్నది. అక్కడ ఆలయం చుట్టూప్రదర్శనలు చేశారు. తదుపరి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరము కోళ్లను బలిచ్చారు. పండుగ సందర్భంగా ఆత్మకూరు అమరచింత మండలాల మున్సిపాలిటీ మరియు వివిధ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను స్థానిక పోలీస్ సిబ్బంది భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మండల పరిధిలోని గ్రామాలలో కూడా ప్రజలు బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పోచమ్మ తల్లి కి భక్తులు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఎస్సీ మోర్చా కార్యదర్శి బోరెల్లి రాము జనరల్ సెక్రెటరీ చందు వెంకట రాములు బాలకృష్ణ దేవరపల్లి ఆంజనేయులు ఎల్లన్న సమ్మద్ నాయకులు కార్యకర్తలు పోచమ్మ తల్లి భక్తులు పలువురు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోధించాలి

**- ఇంజనీరింగ్ ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానించిన**

**- టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్**



ఆత్మకూర్, జులై 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జయప్రకాష్ కుమారుడు సిద్ధార్థ్ ఇంజనీరింగ్ ఫ్రీ సీట్ సాధించారు. ఈ సందర్భంగా ఒక పేద కుటుంబానికి చెందిన జయప్రకాష్ నారాయణ కుమారుడు ఇంజనీరింగ్ ఫ్రీ సీట్ సాధించడం గర్వకారణం అని ముందుగా ఆ విద్యార్థికి టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థికి ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్,అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్.ఎం అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జయప్రకాష్ బీసీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళా మోర్చా కార్యవర్గ సభ్యుల సమావేశం

**ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు హాజరు**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యుల సమావేశం తేదీ 24జూలై 2024, బుధవారం, స్థలము-ఎన్.వి.ఆర్ గ్రాండ్ ఏసి బాంక్విట్ హాల్, రాయగడ్డ, వనపర్తి, నందు ఉదయం 9 గంటలకు సమావేశం నిర్వహించబడును ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి వస్తున్నారు. కావునబీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారులు, బిజెపి జిల్లా పదాధికారులు, జిల్లా, మండల, మహిళా మోర్చా పదాధికారులు, పట్టణ మహిళా మోర్చా నాయకురాళ్ళు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని, అశ్విని రాధా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్రిక సమావేశంలో తెలిపారు.

## బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ నాయకులు బొల్లగాని సుబ్బు గౌడ్**



పాలకవీడు, జూలై 23 (తీన్మార్ న్యూస్): పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొల్లగాని సుబ్బు గౌడ్ విమర్శించారు. మంగళవారం పాలకవీడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు.తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. బడ్జెట్ లో బిహార్,ఆంధ్ర ప్రదేశ్ కి భారీ నిధులు కేటాయించి పెద్ద పీట వేసి తెలంగాణకు మొండి చేయి చూపించి తెలంగాణ రాష్ట్రాన్ని మరిచిపోయారని, నిరుద్యోగులకు సైతం బడ్జెట్లో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు.

# మరోసారి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి

### కేంద్ర బడ్జెట్ పై స్పందించిన మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



ఆత్మకూరు, జులై 23 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో తమ మిత్రపక్షాల కు చెందిన రాష్ట్రాలకు మాత్రమే కేటాయింపులు చేసి, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో మొండి చేయి చూపిందని, కేవలం మోడీ కుర్చీ కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉందని మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ పేర్కొన్నారు. పక్కన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమరావతికి 16000/- వేలకోట్లు కేటాయించి, తెలంగాణ ప్రజలకు వరప్రదాయిని పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపి, తెలంగాణ ప్రజల ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందని అన్నారు. బడ్జెట్లో ప్రాపర్టీ టాక్స్ 12.5 శాతం పెంచడం వల్ల సామాన్యులపై తీవ్ర భారం మోపిందని, రేపు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సామాన్యులు తమ కున్న ఫ్లాట్ లేదా ఇంటిని అమ్ముకున్న 12.5% ప్రభుత్వానికి టాక్స్ కట్టడానికి బడ్జెట్ లో ప్రతిపాదించడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై మండిపడ్డారు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సామాన్యులు తమ ఇంటిని లేదా ఫ్లాట్ ను అమ్ముకుంటే 12.5 శాతం ప్రాపర్టీ టాక్స్ కట్టమనడం శోచనీయమని, ఇది బిజెపి దివాలా కోరుతనానికి నిదర్శనం అని మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ అన్నారు.

# ఆత్మకూరు బస్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్ఎం

### ఆపరిశుభ్రతపై అసహణాన్ని వ్యక్తం చేసిన రీజినల్ మేనేజర్

ఆత్మకూర్, జులై 23 (తీన్మార్ న్యూస్): అస్తవ్యస్తంగా ఉన్న ఆత్మకూర్ ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ మహబూబ్నగర్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఆపరిశుభ్రతపై ఆమె అసహన వ్యక్తం చేశారు. బస్టాండ్లో పైకప్పు లీకేజీలను పరిశీలించి బస్టాండ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఒక నివేదిక ఇవ్వాలని ఆమె సూచించారు. ఆత్మకూర్, అమరచింత, కొత్తకోట మీదుగా హైదరాబాద్ కు బస్సులు నడపాలని ప్రయాణికులు ఆమెను



కోరారు. వీరివెంట కంట్రోలర్ దాసరిశ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత

### నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు
### హెచ్చరించిన ఎస్ఐ లక్ష్మీ నర్సయ్య



పాలకీడు, జులై 23 (తీన్మార్ న్యూస్): నిషేధిత గుట్కా తంబాకుకు సంబంధించిన ప్యాకెట్లను మండల పోలీసులు పట్టుకున్నారు. పాలకీడు మండల ఎస్ఐ లక్ష్మి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం పాలకీడు మండలంలోని డీసీఎల్ కాలనీ లో జీడీసీఎల్ కంపనీ తరుపున మన్సూర్ అలీ నడుపుతున్న కిరాణం షాపు లో తనిఖీ చేయగా ప్రభుత్వం చే నిషేధించబడిన పొగాకు ఉత్పత్తులు గుట్కా,తంబాకు ప్యాకెట్లు లభించాయన్నారు. సుమారు రూ. 11000 విలువగల వాటిని స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

# నెంబర్ ప్లేట్లులేని వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం

### ఎస్.ఐ శివ కుమార్ యాదవ్



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం సమీప అల్వాల్ స్టేజ్ దగ్గర మంగళవారం సాయంత్రం ఎస్సై శివకుమార్ స్పెషల్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక, మట్టి తరలించిన, మద్యం సేవించే వాహనాలు నడిపిన, చట్టానికి విరుద్ధంగా నడుచుకున్న, మైనర్లకు వాహనాలు ఇచ్చిన, చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకపోతే కచ్చితమైన చర్య తీసుకొని,వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎన్పీడీసీఎల్ డిఈ

తాడ్వాయి, జూన్ 23 (తీన్మార్ న్యూస్): తాడ్వాయి మండలంలోని కాటాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఈ పులుసం నాగేశ్వరరావు మంగళవారం తనీఖీ చేశారు. సబ్ స్టేషన్ లోని విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ నర్సింగరావు,



జేఎల్ఎం హరీష్,కట్టర్ దేవరకొండ రాజు, ఆపరేటర్ విజేందర్ లు ఉన్నారు.

# గరిడేపల్లిలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ సస్పెన్షన్

గరిడేపల్లి, జూలై 23 (తీన్మార్ న్యూస్): గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఇద్దరు కానిస్టేబుల్స్ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఇటివల బ్యాటరీలు, మోటార్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానితులను పోలీసే స్టేషన్లకు తీసుకురాగా వారిలో ఒకరు పోలీసుల కన్నుగప్పి పరారయ్యాడు. రెండురోజుల్లో పోలీసులు వెతికి పరారయిన నిందితున్ని పట్టుకొచ్చారు. సదరు వ్యక్తి బ్యాటరీలు. దొంగతనం చేసే వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు అయినప్పటికి నిందితుడు వరారు. కావటాన్ని సీరియస్ గా తీసుకున్న ఉన్నతాధికారులు క్రమశిక్షణారాహిత్యం కింద




ఆసమయంలో విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ బత్తిని శ్రీనివాస్ సస్పెన్షన్ వేటు వేశారు.

# కొనేదెలా..? తినేదెలా..?

### - మండుతున్న కూరగాయల ధరలు
### - దిగుబడి లేక పెరిగిన రేట్లు



మల్హర్ రావు : కూరగాయల ధరల మండుతున్నాయి.సామాన్యుడు, మధ్య తరగతి ప్రజల బడ్జెట్కు ఇది మించిపోతోంది. ఏది ముట్టుకున్నా రూ.80-100లు పలుకుతోంది. ఇక ఏం తింటాం.. ఏం కొంటామని జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేజీ కొనేవారు పావు కిలోతో సర్దుకుంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో వర్షాల వల్ల అక్కడ దిగుబడి తగ్గింది..సరుకు దిగుమతి కూడా తక్కువగా వచ్చిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఉల్లి ఘాటెక్కింది.. వెల్లుల్లి వం టింటి లోపలికి రానని లొల్లి చేస్తుంది. టమాటా వండకుండానే కుతకుత మంటుంది. ఏ కూరగా యాలు కొనాలన్నా రూ.100 తక్కువ పలకడం లేదు. కిలో కొనే వారు పావు కిలోతోనే సరిపెట్టు కుంటున్నారు. రూ. 500తో మార్కెట్కు వెళ్లితే సంచి నిండడంలేదు. నిరుపేదలు కూరగాయలు కొనలేక పప్పుచారుతోనే సరిపెట్టుకుంటున్నారు.
మండలంలోని కొండంపేట,కుంభంపల్లి,ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రతి సంవ త్సరం సుమారు 20 ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేసేవారు.కోతలు బెడదతో కూరగాయల సాగు తగ్గించారు. మంథని,పెద్దపల్లి,గోదావరిఖని తదితర పట్టణాల నుంచి రోజూ కూరగాయలు వస్తుంటాయి. వర్షాల ప్రభావం వల్ల దిగుబడి లేక ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి తగ్గడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఏదీ కొనలన్నా కిలో రూ. 100 తక్కువ పలకడంలేదు.వ్యాపారులు టమాటా, బెండకాయ, చిక్కుడు, గోరు చిక్కుడుతో పాటు ఆకు కూరలు, కర్నాటక, మహారాష్ట్ర నుంచి క్యాబేజీ, కాలీ ఫ్లవర్, ఉల్లిగడ్డ, వెల్లుల్లి, క్యారెట్, బీట్రూట్, బీర కాయ, టమాటా పట్టణ మార్కెట్ కు వస్తుంటాయి. వానాకాలం ప్రారంభలో వర్షాలు లేవు. ప్రస్తుతం విపరీతమైన వానలు కురుస్తుండటం వల్ల పంట దిగుబడి పడిపోయింది. రైతులు నష్టపోగా ప్రజలపై అధికభారమవుతుంది.కూరగాయలు కిలో రూ.100 తక్కువ పలకడం లేదు. వెల్లుల్లి కిలో రూ. 240, అల్లం రూ.150 పలు కుతోంది. మొన్నటి వరకు అందుబాటు ధరలో ఉన్న ఉల్లి ప్రస్తుతం పెరిగింది. బిన్నీస్, బీరకాయ, క్యాబ్సికం, చిక్కుడు తదితర కూరగాయలు కిలో రూ.80 తక్కువ పలకడంలేదు. టమాటా ధరలు దిగిరావడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో టమాటా కిలో రూ. 80 పలుకుతుంది. పచ్చి మిర్చి కిలో రూ. 120 వరకు పలుకుతుంది.

# పత్తి చేలకు మేలు

### - వర్షంతో జీవం పోసుకున్న మొక్కలు
### - కలుపు తీసి ఎరువులు వేసుకునేందుకు సిద్ధమవుతున్న రైతులు

మల్హర్ రావు: అల్పపీడన ద్రోణి కారణంగా మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం పత్తి రైతులకు మేలు చేసింది. ఇరువై రోజులుగా మండలంలో వర్షాలు కురవకపోవడంతో పత్తి చేలు పూర్తిగా వాడుపట్టి ఎండిపోయే పరిస్థితి చేరుకు న్నాయి. దీంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ పెట్టుబడులు కూడా చేతికి వచ్చే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన చెందారు.ఈ క్రమంలో నాలుగు రోజులుగా ముసురుతో కూడిన వర్షం కురవడంతో వాడుపట్టిన పత్తి చేలకు జీవం పోసినట్లు అయ్యింది. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో జిల్లాలోని పత్తిచేలు ఏపుగా పెరుగుతున్నాయి. ఇలా వారాని కోసారి వర్షం కురిస్తే పత్తి చేలకు డోకా ఉండదనే అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి చేలు కొన్ని ప్రాంతాల్లో మూరెడు ఎత్తులో ఉండగా మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్దతూ%శీ%డ్ల గ్రామాల్లో మోకాలు ఎత్తుకు పెరిగాయి.వాతావరణం అనుకూలించి సరైన వర్షాలు పడితే పత్తి రైతులకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.



ఈ ఏడాది తగ్గిన సాగు..
మండలంలో ఈ సారి 4,500 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారని వ్యవసాయశాఖ అంచనాలు వేసింది. కానీ మొదట్లో వరుణుడు కరుణించని కారణంగా మండలంలో 3,500 ఎకరాల్లో మాత్రమే రైతులు పత్తి సాగు చేశారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఆగిపోతే రైతులు వెంటనే పత్తి చెలలో కలుపు తీసుకుని ఎరువులు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.గత ఖరీఫ్ కంటే వేయి ఎకరాల్లో పత్తి సాగు తగ్గింది.

# వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ సిబ్బందికి దిశ నిర్దేశం..

### - ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి..
### - మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి..



వేములవాడ : వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అన్వేష్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జవాన్లు, వాటర్ సప్లై సిబ్బంది తో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలంలో అధిక వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉన్నందున మున్సిపల్ సిబ్బంది తీసుకోవాల్సిన తగు చర్యలపై సూచన లు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది వార్డులలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కాలువల ద్వారా నీటిని బయటకు పంపించే విధంగా ఏర్పాటు చేయాలి అని సూచిం చారు. నీళ్లు నిల్వ ఉండడంతో లార్వా అభివృద్ధి చెంది డెంగ్యూ మలేరియా దోమలు వృద్ధి చెంది ప్రమాదకరమైన వ్యాధులు ప్రభలించే అవకాశం ఉన్నందున నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలు కూడా అప్రమత్తమై ఇంటి పక్కన గల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మున్సిపల్ సిబ్బందిచే వార్డుల లో సానిటేషన్ పరంగా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమా న్ని చేపడుతున్నామని తెలిపారు. వార్డ్ల లో మున్సిపల్ సిబ్బందిచే ఫాగింగ్ , యాంటీ లార్వా స్ప్రే చేపిస్తున్నామని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామని వారన్నారు. వర్షాలు పడుతున్నందున శిథిలావస్థలో ఉన్న ఇంటిలో ఎవరు నివసించే రాదని కరెంట్ స్తంభాలు కు దూరంగా ఉండాలని ప్రజలకు ఏమైనా ఇబ్బంది ఉంటే కౌన్సిలర్ దృష్టికి గాని, అధికారుల దృష్టికి గాని మా దృష్టికి గాని తీసుకరావాలని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని వారన్నారు. సిబ్బంది కూడా విదుల పట్ల అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వార్డులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సానిటేషన్ పరంగా తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, వాటర్ సప్లై సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'మూసీ' ప్రాజెక్టును ఆధునీకరించాలి

### - పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
### - ప్రాజెక్టు నుంచి పాదయాత్ర ప్రారంభం

కేతెపల్లి: లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించి మూసీ ప్రాజెక్టును ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టను ఆధునీకరించాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జూలకంటి ప్రారంభించారు. అనంతరం జూలకంటి మాట్లాడుతూ ..ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద ప్రాజెక్టుగా ఉన్న మూసీ.. నాలుగు టీఎంసీల నీటి సామర్థ్యంతో సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరందిస్తోందన్నారు. కేతెపల్లి, సూర్యాపేట, నకిరేకల్, మిర్యాలగూడ, నల్లగొండకు సాగు, తాగునీరు అందిస్తున్న మూసీ ప్రాజెక్టులో నేడు పూడిక పేరుకు పోయిందని చెప్పారు. కేవలం రెండు టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంటోందని, సగం పారుగుంతకే పరిమితమైందని అన్నారు. మూసీ పూడికను తొలగించి పూర్తిస్థాయిలో నీటి నిలువ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే మూసీకి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మూసీ కుడికాలువ పైభాగంలో ఉన్న గుడివాడ, ఇప్పలగూడెం, కొర్లపాడు, కొండకింది గూడెం, ఇనుపాముల, బండపాలెం గ్రామాలకు లిఫ్ట్ ద్వారా నీటిని అందించి చెరువులు, కుంటలు నింపాలన్నారు. మూసీ గురుకుల పాఠశాలను పీజీ వరకు అప్గ్రేడ్ చేయాలని కోరారు. మూసీ డ్యాం వద్ద అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్ర మూసీ ప్రాజెక్టు నుంచి బొప్పారం, కాసనగోడు, మేడిపల్లి గూడెం, గుడివాడ, ఇప్పలగూడెం, కొర్లపాడు మీదుగా కేతెపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. అనంతరం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పాదయాత్ర బృందాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, నాయకులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకన్న, చింతపల్లి లూర్దు మారయ్య, లకపాక రాజు, కుమ్మరి శంకర్, కోట లింగయ్య, సుంకర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా సీఎంగారు... ఏడు నెలలైనా... ఇంతేనా...

హైదరాబాద్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తను ఇచ్చిన రెండు దరఖాస్తులపై ఎలాంటి స్పందన లేదని మాజీ డీఎస్పీ నళిని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలోనే పూర్తి అవుతుందని భావించాను కానీ? 7 నెలలు దాటిపోయిందంటూ తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.నళిని? తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఈ పేరు చుట్టూ తెగ చర్చ జరిగింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో.. తన డీఎస్పీ పదవికి రాజీనామా చేసి వార్తల్లోకి ఎక్కారు ఈమె. ఆ తర్వాత రాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా పోరాడారు. ఉద్యమ వాణిని వినిపించేందుకు పరకాల బైపోల్ బరిలోనూ నిలబడ్డారు. ఉద్యమ సమయంలో ఎంతో పేరు సంపాదించికున్న నళిని? ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ఆమె ప్రస్తావన పెద్దగా లేకుండా పోయింది. పదేళ్లలో కూడా పెద్దగా కనిపించిన దాఖలు లేవు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా? నళిని ప్రస్తావన తీసుకొచ్చారు. తిరిగి డీఎస్పీ ఉద్యోగం ఎందుకు ఇవ్వకూడదనే అంశంపై ఆరా తీశారు. పోలీసు ఉద్యోగం కుదరకపోతే? అదే స్థాయిలో ఉండే మంచి ఉద్యోగాన్ని ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయంలో నళినితో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వటంతో.. మళ్లీ మాజీ డీఎస్పీ నళిని ఉద్యోగ అంశం తెరపైకి వచ్చింది. ఇదే సమయంలో ఆమె స్వయంగా వెళ్లి డిసెంబర్ 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసింది. అధ్యాత్మిక ప్రచారానికి సాకారం (వేద విద్యా కేంద్రం)అందించటంతో పాటు తన సర్వీస్ అంశానికి సంబంధించి లేఖలను ఇచ్చినట్లు తెలిసింది.అయితే తాజాగా మాజీ డీఎస్పీ నళిని ఫేస్ బుక్ లో పోస్ట్ చేశారు. సీఎం కలిసిన ఒక్క నెలలోనే తన పిటిషన్ పై ఎంక్వైరీ పూర్తి చేస్తారని భావించానని?. కానీ 7 నెలలు పూర్తి కావొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తన రెండు దరఖాస్తులు బల్ల మీదనే ఉన్నాయా?? లేక చేత బుట్టలోకి పోయాయా..? అంటూ తన అనుమానాన్ని వ్యక్తం చేసింది."సిఎం సార్ కొలువుకు ఎక్కగానే నన్ను మీద మీద యాది చేసిండు .ఇప్పుడేమో సప్పుడే చేస్తలేడు. మధ్యల తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు కూడా జరిగినాయి.ఆశ్చర్యంగా నా ఊసే ఎత్తలేదు.ఇంతకీ నా రెండు దరఖాస్తులు బల్ల మీదనే ఉన్నయో లేక చెత్త బుట్టలోకి పోయినవోనని డౌట్ వస్తుంది. ఇప్పుడే చీఫ్ ఇతీనీ ను నీబట బతితీని కదిలించా?! చిట్టి రాసిన. మా చిన్నప్పుడు ఆడుక్కొనేటోడు ఇంటి ముందుకు వస్తె ,ఇంట్లో చల్లన్నం లేకపోతే పైకి వెళ్లవయ్య అని మెల్లగా చెప్పేటోల్లం. కనీసం ఆ పాటి మర్యాద అయినా నాకు ఇస్తారేమో చూడాలి.అందుకే నేను ఇన్నేళ్ళు ఎవ్వరినీ కలవాలే.ఉద్యమం చేసేటప్పుడే నాకు చాలా విషయాలు అర్థం అయినవి""ఒక నెలలోనే నా పిటిషన్ పై ఎంక్వైరీ పూర్తిచేస్తారు అనుకున్నా. 7 నెలలు కావొస్తోంది.అందుకే రిమైండర్ లెటర్,పోస్ట్ రాయాల్సి వచ్చింది. సెక్రటేరియట్ చుట్టూ తిరిగేంత సమయం మరియు ఓపిక నా వద్ద లేవు అని నేను ఆ రోజే రేవంతన్నకు చెప్పినా?!'' అని నళిని తన పోస్టులో రాసుకొచ్చారు.తాజాగా నళిని చేసిన పోస్టులో ప్రభుత్వానికి రాసిన లేఖను కూడా పోస్ట్ చేసింది. డిసెంబర్ 30, 2023వ తేదీన ముఖ్యమంత్రికి రెండు పిటిషన్లు ఇచ్చానని గుర్తు చేశారు. అయితే నళిని చేసిన తాజా లేఖపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది?.

# మేడిగడ్డ చుట్టూ వాటర్ పాలిటిక్స్

కరీంనగర్: తెలంగాణలో భారీ వర్షాలు కరుస్తూండటంతో గోదావరిలో వరద వస్తుంది. ఈ కారణంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన బ్యారేజీల్లో జల కళ కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా నీరు సమృద్ధిగా ఉంది. ప్రాజెక్టులో అన్ని గేట్లను ఎత్తి ఉంచారు. దీంతో వచ్చిన నీరు వచ్చినట్లుగా కిందకు పోతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు మేడిగడ్డ దృశ్యాలను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. బ్యారేజీ కూలిపోయిందని ప్రచారం చేశారని కానీ ఇప్పు? నిండు కుండలా ఉందని చూడాలని .. కాంగ్రెస్ నేతలపై విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ బ్యారేజీ లో కొన్ని పిల్లర్లు కుంగిపోయాయి. వర్షం వచ్చి భారీ వరద వస్తే ప్రాజెక్టు కూడా కొట్టుకుపోతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం ఇటీవల కొన్ని తాత్కలిక మరమ్మతులు చేయించింది. ప్రాజెక్టులో నీరు నిల్వ చేస్తే ప్రమాదమేనని వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు వదలేయాలని సూచించారు. దీంతో అధికారులు అన్ని గేట్లు ఎత్తివేశారు. అయితే బీఆర్ఎస్ నేతలు స్వయంగా కేటీఆర్ కూడా స్పందించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలో..కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కేటీఆర్ కు పరోక్షంగా కౌంటర్ ఇచ్చింది. అసలు ప్రాజెక్టు నిర్మించినది ఎందుకని ప్రశ్నించింది. నీళ్లు నిలిపితే కొట్టుకుపోయే ప్రాజెక్టును ఎవరు నిర్మిస్తారని ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. నీరు నిలబెట్టలేని ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి వచ్చిన పగుళ్ల అంశం చర్చనీయాంశం అయింది. ఓ దశలో అదే గెలుపోటములను నిర్దేశించే రాజకీయ అంశంగా మారడంతో కాంగ్రెస్ అడ్వాంటేజ్ తీసుకుది. డిగడ్డ బ్యారేజీకి ఏర్పడ్డ పగుళ్లను చూపిస్తూ.. ఇక ఆ బ్యారేజీ వేస్ట్ అని ప్రచారం చేసింది. దాని రిపేర్ చేయలేమని, కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పెట్టిన ఖర్చు మొత్తం బూడిదలో పోసిన పన్నీరే అని కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది. ఇప్పటికీ అదే చెబుతోంది. నీరు నిలుపలేకపోతే లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు ఎందుకు అని ప్రశ్నిస్తోంది. ప్రస్తుతం మేడిగడ్డ భద్రతపై నిపుణులు కూడా ఆందోళన చెందుతున్నారు. వరద వచ్చి వెళ్లిపోయిన తరవాత ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉంటుందోనని కంగారు పడుతున్నారు.

# నిజామాబాద్ లో అమ్మో...కుక్కలు

నిజామాబాద్, ఒక్క జూన్ నెలలోనే 435 కేసులు.. ఈ నెలలో ఇప్పటివరకు 243.. గత ఆరు నెలలుగా 300కు పైగానే.. సగటున రోజుకు 10 మంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కుక్కల దాడిలో గాయపడుతున్నారు. పల్లె, పట్టణమన్న తేడా లేకుండా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఆకలి మంటతో జనం మీద దాడి చేస్తున్నాయి. వాటి పునరుత్పత్తి సీజన్లో డాగ్బైట్ కేసులు అధికంగా నమోదవుతున్నాయి.వాటి పిల్లలను కాపాడుకునే ప్రయత్నంలో దగ్గరగా నడుచుకుంటూ వెళ్లేవారిని ఎటాక్ చేస్తున్నాయి. బండ్లపై వెళ్లే వారిని, ఇంటి బయట ఆడుకుంటున్న పిల్లలను వదలట్లేదు. అసలు ఎటు నుంచి వచ్చి కుక్కలు దాడులు దాడి చేస్తున్నాయో తెలియక ప్రజలు రోడ్డు ఎక్కాలంటేనే భయపడుతున్నారు. డాగ్ బైట్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గవర్నమెంట్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. నగరంలోని ఎనిమల్ బెర్త్ కంట్రోల్ రూమ్ బాధ్యతలు పెంచింది. వీధి కుక్కల సమాచారం తెలపడానికి 08462-220234 నంబర్ను పౌరుల కోసం అందుబాటులో తెచ్చినట్లు నగర పాలక కమిషనర్ మంద మకరంద్ తెలిపారు. సమాచారం అందిస్తే వీధి కుక్కలను పట్టుకొని సంతానోత్పత్తిలేకుండా ఆపరేషన్ చేయిస్తామని, వాటి కోపాన్ని తగ్గించే ట్రీట్మెంట్ను వెటర్నరీ డాక్టర్లు ఇస్తారని వివరించారు. ఇందుకోసం మూడు టీమ్లను వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు మేయర్ నీతూకిరణ్ వెల్లడించారు.నిజామాబాద్లోని ఆటో నగర్లో నెల కింద ఇంటి బయట ఏడాది కొడుకుతో కూర్చున్న తల్లి జరీనా.. పాలబాటిల్ కోసం లోపలికి వెళ్లొచ్చే నిమిషం వ్యవధిలో చిన్నారిపై కుక్క దాడి చేసింది. మాక్లూర్లో ఈ నెల 17న మూడేండ్ల పిల్లాడిని కుక్క తీవ్రంగా గాయపర్చింది. ఇంటి బయట ఆడుకుంటుం డగా, ఇష్టమొచ్చినట్టు కొరికింది.కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం రామేశ్వర్పల్లి శివారులో ఈ నెల 3న రోడ్పై నడుచుకుం టూ వెళ్తున్న ఏడుగురు వ్యక్తులపై వీధి కుక్కలు దాడి చేసి గాయప ర్చాయి. అంతకు కొన్ని రోజుల ముందు తాడ్వాయి మండలం సోమారం తండాలో ఇంటి బయట ఆడుకుంటున్న ఏడేళ్ల బాలిక శైలజపై కుక్క దాడి చేసింది.

# దంచి కొడుతున్న వానలు

అదిలాబాద్: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలోని చింతలమానేపల్లి, బెజ్జుర్, దేహేగాం మండలాల్లోని మారుమూల గ్రామాల్లో గల కృష్ణపల్లి, దిందా వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో సమీప గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పి శ్రీనివాసరావ్ పలు ప్రాంతాల్లో ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులను సందర్శించి అధికారులను, అప్రమత్తంగా ఉండేలా, ఆపదల్లో సహాయక చర్యలు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ఎవరూ వెళ్లకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో అధికారులు దప్పు చాటింపు వేయించారు. ప్రజలు భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్ప ఎవరు బయటకు రావద్దని సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కుమ్రం భీం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టు 3,4,5 నం.గల మూడు గేట్లను 0.30 మీటర్ల మేరకు ఎత్తి 1941 క్యూసెక్కుల నీటినీ అధికారులు దిగువన వదులుతున్నారు. కుమ్రం భీం ప్రాజెక్టు యొక్క పూర్తి స్థాయి నీటిమట్టం 243 మీటర్లు కాగా.. ప్రస్తుతం 237.850 మీటర్లు ఉంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 10.393 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.904 టీఎంసీలలో కొనసాగుతుంది. కుమ్రం భీం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు యొక్క పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు,పూర్తి స్థాయి నీటి సామ్యర్థం 7.603 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 689.750 అడుగులు, ప్రస్తుత నీటి నిలువ: 5.211 టీఎంసీలు. ఇన్ ఫ్లో 2830 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 77 క్యూసెక్కులు, దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం కడెం ప్రాజెక్టు, 8, 9, 11 నం. గల మూడు గేట్లను నాలుగు ఫీట్లు ఎత్తి సుమారు 11 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు నీటి విడుదలతో ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లోకి ఎవరూ రావొద్దని, దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రేపు ఆదివారం వ్యవసాయ పంటల కోసం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చేతుల మీదుగా ప్రాజెక్టు యొక్క కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వాయువ్య బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. దాని ప్రభావంతో రెండు, మూడు రోజుల నుంచి మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వాగులు, వంకలు వరద నీటితో పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఫిరాయింపులపై చర్యలు సాధ్యమేనా..?

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఖచ్చితంగా అనర్హతా వేటు పడుతుందని ఉపఎన్నికలు వస్తాయని కేటీఆర్ ఘంటాపథంగా చెబుతున్నారు. అంతకు మందు తాము విలీనం చేసుకున్నామని ఫిరాయింపులు కాదని అందుకే అనర్హతా వేటుకు అవకాశం లేదని కేటీఆర్ చెబుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని అందుకే అనర్హతా వేటు ఖాయమంటున్నారు. న్యాయపోరాటం చేస్తున్నారు. హైకోర్టులో పిటిషన్లపై విచారణ జరుగుతున్నాయి. కేటీఆర్ ప్రయత్నాలు ఫలించే అవకాశాలు ఉన్నాయా అంటే.. చాన్సే లేదన్న భావన ఎక్కువగా వినిపిస్తోంది. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ప్రజాప్రతినిధిగా ఎన్నికల పార్టీకి రాజీనామా చేసినా ఇతర పార్టీ సభ్యత?వం తీసుకున్నా అనర్హులవుతారు. 1985లో రాజీవ్గాంధీ ప్రభుత్వం రాజకీయ ఫిరాయింపులను అరికట్టడానికి ఫిరాయింపుల వ్యతిరేకతపై 52వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేసింది. దీనిని రాజ్యాంగంలో 10వ షెడ్యూల్లో చేర్చారు. అయితే... అంతా స్పీకర్ నిర్ణయం మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ చట్టం కింద ఒక సభ్యుని అనర్హతకు కోర్టులకు అధికారం లేదు. పార్టీ ఫిరాయింపు, పార్టీలో చీలిక, పార్టీ విప్పు ధిక్కరించి ఓటు వేయడం లేక గైర్హాజరు కావడం మొదలైన అంశాలు వివాదాస్పదంగా మారినప్పుడు ఆ వివాదాలపై అంతిమ నిర్ణయం స్పీకర్కు వదిలేయాలని చట్టంలో ఉంది. అధికార పార్టీకి చెందిన స్పీకర్లు ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడం లేదు. చట్టంలో ఉన్న లొసుగుల్ని బట్టి రాజకీయ నేతలు కూడా వ్యవహరిస్తున్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం ఉంది కానీ.. అది స్పీకర్ చేతుల్లో ఉంటుంది కాబట్టి... ప్రయోజనం లేకుండా పోయింది. దేశంలో స్పీకర్లందరూ... అదే చేస్తున్నారు. ఈ చట్టాన్ని మార్చాలి. పార్టీ మారిన వెంటనే అనర్హతా వేటు పడేలా చేయాలి. అలా చేస్తే తప్ప ఇప్పుడు కేటీఆర్ చెబుతున్నట్లుగా అనర్హతా వేటు పడటానికి అవకాశం లేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో గతంలో బీఆర్ఎస్ స్పీకర్లూ అదే చేశారు. కేటీఆర్ తాము ఎల్పీలను విలీనం చేసుకున్నామని చెబుతున్నారు. కానీ 2014లో మొదట టీడీపీ సభ్యులను చేర్చుకున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కు మంత్రి పదవి కూడా ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి ఆయన బీఆర్ఎస్ సర్కార్ లో మంత్రిగా ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేయించడానికి గవర్నర్ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. టీడీపీ దాఖలు చేసిన అనర్హతా పిటిషన్లను పట్టించుకోలేదు. శాసనమండలి చైర్మన్ కూడా అదే చేశారు. 2022 మేలో శివసేన నుంచి కొంత మంది ఎమ్మెల్యేలు, బీజేపీ కలిసి ఏక్నాథ్ షిండే నేతృత్వంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2023 జూలైలో ఎన్సీపీ నేత అజిత్ పవార్, తన పార్టీని చీల్చి 40 మంది ఎమ్మెల్యేలు, 5గురు ఎమ్మెల్సీలతో కలిసి షిండే క్యాబినెట్లో చేరి ఉపముఖ్యమంత్రిగా పదవి తీసుకున్నారు. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ తిరుగుబాటు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్కు లేఖ అందజేశారు. అయితే స్పీకర్ పట్టించుకోక పోవడంతో శరద్ పవార్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

పలుమార్లు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది కానీ ఫలానా నిర్ణయం అని చెప్పలేదు. అదే సమయంలో స్పీకర్ కూడా తన విచక్షణాధికారం అని సుప్రీంకోర్టు ఆదేశాలను పెద్దగా పట్టించుకోలేదు. అయితే తర్వాత నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు మహారాష్ట్ర వరకే పరిమితం కనీ దేశానికి వర్తిస్తాయని.. కేటీఆర్ వాదిస్తున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వ లాయర్లు మాత్రం స్పీకర్ విధుల్లో జోక్యం చేసుకోలేరని వాదిస్తున్నారు. ఎలా చూసినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారమే ఫైనల్. ఆయన తన పార్టీ నిర్ణయం.. గత సంప్రదాయాల ప్రకారమే వ్యవహరించే అవకాశం ఉంది. అంటే అనుకుంటే తప్పు... ఎవరిపైనా అనర్హతా వేటు పడే అవకాశం లేదు.

# ప్రాంతీయ పార్టీల్లో ఆ రెండింటివే హవా

హైదరాబాద్, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రాంతీయ పార్టీల ఆదాయ జాబితాలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) టాప్ ప్లేస్ లో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్కు రూ. 737.67 కోట్ల ఆదాయం వచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదాయ, వ్యయ నివేదికలను సమర్పించిన 39 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయంలో ఇది 42.38 శాతానికి సమానంగా ఉంది.ప్రాంతీయ రాజకీయ పార్టీల ఆర్థిక స్థితిగతులపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదికను విడుదల చేసింది. ఇందులో ఆయా రాజకీయ పార్టీల ఆదాయంతో పాటు ఖర్చుల వివరాలను పేర్కొంది.ఖర్చు చేయటంలో పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ రూ.181.18 కోట్లతో తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రూ.79.32 కోట్లతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంది. రూ.57.47 కోట్ల ఖర్చుతో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో రూ.52.62 కోట్లతో డీఎంకే నిలవగా?. రూ.31.41 కోట్లతో సమాజ్వాది పార్టీ ఉంది.ప్రాంతీయ పార్టీల ఆదాయ, వ్యయాలపై ఏడీఆర్ నివేదికను విడుదల చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 57 ప్రాంతీయ పార్టీలలో 39 పార్టీల ఆదాయ, వ్యయాలను ఇందులో పేర్కొంది. ఃఖీూ పార్టీ తర్వాత? ఎఓఆ అత్యధిక ఆదాయాన్ని (రూ. 333.45 కోట్లు) కలిగి ఉంది. డీఎంకే రూ. 214.3 కోట్లతో మూడో స్థానంలో నిలవగా? 181 కోట్ల రూపాయలు ఉన్న బీజేడీ నాలుగో స్థానంలో నిలిచింది.39 ప్రాంతీయ పార్టీల మొత్తం ప్రకటిత ఆదాయం రూ. 1,740.4 కోట్లుగా ఉందని ఏడీఆర్ తన విశ్లేషణలో బహిర్గతం చేసింది. ఇందులో మొదటి ఐదు పార్టీల ఆదాయమే రూ. 1,541.3 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది.రాజకీయ పార్టీల వార్షిక ఆడిట్ చేసిన ఖాతాలను సమర్పించడానికి ఎన్నికల సంఘం? అక్టోబర్ 31, 2023ని గడువుగా నిర్ణయించింది. అయితే వీటిలో 16 ప్రాంతీయ పార్టీలు మాత్రమే కాలపరిమితికి కట్టుబడి ఉన్నాయి. 23 పార్టీలు తమ నివేదికలను ఆలస్యంగా సమర్పించాయని ఏడీఆర్ వివరించింది.శివసేన షిండే వర్గం, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్, జమ్ముకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఉద్ధవ్ శివసేన వంటి ప్రముఖ పార్టీలు సహా 18 ప్రాంతీయ పార్టీల 2022-23 ఆర్థిక సంవత్సర ఆడిట్ నివేదికలు కేంద్ర ఎన్నికల సంఘం వెబ్సైట్లో అందుబాటులో లేవని ఏడీఆర్ పేర్కొంది.బీఆర్ఎస్కు ఖర్చులుపోనూ అత్యధికంగా రూ.680.20 కోట్ల ఆదాయం మిగిలిందని ఏడీఆర్ పేర్కొంది. బిజూ జనతాదళ్కు రూ.171.06 కోట్లు, డీఎంకేకు రూ.161.72 కోట్ల ఆదాయం దక్కింది.ఇక 20 ప్రాంతీయ పార్టీలు తమ ఆదాయం కంటే ఖర్చులే ఎక్కువయ్యాయని పేర్కొన్నట్లు ఏడీఆర్ తన నివేదికలో ప్రస్తావించింది. కర్ణాటకకు చెందిన జేడీఎస్ పార్టీ తమ ఆదాయం కంటే ఖర్చులు 490.43 శాతం ఎక్కువ ఉన్నాయని వెల్లడించినట్లు తెలిపింది.ఆయా రాజకీయ పార్టీలకు ప్రధానంగా స్వచ్ఛంద విరాళాలు, ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే ఆదాయం వచ్చినట్లు ఏడీఆర్ తెలిపింది. వీటి విలువనే మొత్తం రూ. 1,522.46 కోట్లు లేదా మొత్తం ఆదాయంలో 87.4 శాతంగా ఉందని విశ్లేషించింది.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన పి.విజయ లక్ష్మి గ్రామ శివారులో సర్వే నెంబర్ 426 లో పట్టా భూమి లో మెగ్గు రమా దేవి చేపట్టిన అక్రమ నిర్మాణానికి ఇంటి నెంబర్ కేటాయించవద్దని, దానిని కూల్చివేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం పట్టణానికి చెందిన సిద్ది భీమయ్య జంగాలపల్లి గ్రామం సర్వే నెంబర్ 218 లో 16 గుంటల తన భూమిలో బాదె సాంబయ్య అనే వ్యక్తి బాత్ రూమ్ నిర్మించుకున్నాడని, దానిని పూర్తిగా కూల్చివేసి భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు రామగుండానికి చెందిన



జి.నాగలక్ష్మి తన భర్త 02 ఏప్రిల్ 2020న మరణించాడని, తన భర్త డెత్ సర్టిఫికెట్ ఇప్పటి వరకు రాలేదని, దీని వల్ల తనకు వితంతువు పెన్షన్ రావడం లేదని, తనకు వెంటనే తన భర్త డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలైన గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరని అర్హులు ఎవరైనా ఉంటే గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రశీదుతో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్న బైడెన్

న్యూయార్క్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి జో బైడెన్ వైదొలిగారు. ఈ విషయాన్ని స్వయంగా బైడెన్ ప్రకటించి తన మద్దతుదారులకు షాకిచ్చారు. డెమొక్రటిక్ పార్టీ కోసం, దేశ ప్రయోజనాల కోసం తాను కీలక నిర్ణయం తీసుకున్నానని అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు. ప్రస్తుత అధ్యక్ష పదవీ కాలం వరకు, జనవరి 2025 వరకు పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇటీవల బైడెన్ కరోనా బారిన పడటం తెలిసిందే. ఆయన ఆరోగ్యంపై కొంతకాలం నుంచి ఎన్నో వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో జూ అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతున్నట్లు బైడెన్ ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా చేసే అవకాశం రావడం తన అదృష్టం అన్నారు. జో బైడెన్ ప్రెసిడెంట్ రేసు నుంచి తప్పుకోవడంతో భారత సంతతి మహిళకు గొప్ప అవకాశం లభించింది. బైడెన్ తప్పుకోవడంతో డెమొక్రాటిక్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా రేసులోకి కమలా హ్యారిస్ వచ్చారు. కమలా హ్యారిస్కు బైడెన్ తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కమలా హ్యారిస్ ను వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిక ఎంపిక చేయడం తాను తీసుకున్న గొప్ప నిర్ణయాలలో ఒకటని పేర్కొన్నారు. ఇటీవల రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్తో డిబేట్లో పాల్గొన్న జో బైడెన్ మాట్లాడిన తీరును చూసి తోటి డెమోక్రాట్స్ ఆయనను అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని కోరారు. కొందరు నేతలు నేరుగానే బైడెన్ అభ్యర్థిత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో తాను అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతూ బైడెన్ నిర్ణయం తీసుకున్నారు. అందుకు గల కారణాలను త్వరలోనే వెల్లడిస్తానని ఓ ప్రకటన విడుదల చేశారు.'తోటి డెమోక్రాట్ మిత్రులారా, నామినేషన్పై నా నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాను. నా పదవీకాలం ముగిసేవరకు పూర్తిస్థాయిలో అధ్యక్షుడిగా కొనసాగుతాను.

2020లో పార్టీ నుంచి కమలా హారిస్ని ఉపాధ్యక్షురాలిగా ఎంపిక చేయడం నేను తీసుకున్న ఉత్తమ నిర్ణయం. ఈ ఎన్నికల్లో కమలా హ్యారిస్ పార్టీ నుంచి అధ్యక్ష రేసులో ఉండేందుకు నా పూర్తి మద్దతు తెలుపుతున్నాను. కమలా హ్యారిస్కు అధ్యక్ష అభ్యర్థిగా ఛాన్స్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాను. ఈ అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ను ఓడించేందుకు డెమొక్రాట్లు అందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. చేసి చూపిద్దామని' కీలక ప్రకటన అనంతరం జో బైడెన్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# కేసీఆర్ బాటలోనే జగన్....

హైదరాబాద్, పెద్దరికం ఒకరు ఇస్తే వచ్చేది కాదు. తమకు తాముగా పెంచుకునేది.తమకు తాముగా పాటించేది. అదే ప్రజా మన్ననలను అందుకోగలుగుతుంది. తెలంగాణలో పెద్దరికాన్ని ప్రదర్శించారు కేసీఆర్. ఆయన పెద్దరికాన్ని తెలంగాణ ప్రజలు కూడా గౌరవించారు. వరుసగా రెండుసార్లు అధికారంలోకి తెచ్చిపెట్టారు. కానీ ఆయన పెద్దరికం మితిమీరింది. ప్రత్యర్థులను చులకన చేసింది.అదే వారిలో ఐక్యతకు కారణమైంది. తెలంగాణ సమాజం కెసిఆర్ ను పట్టించుకోకుండా చేసింది. పెద్దరికాన్ని ఎక్కడ ఎలా వాడుకోవాలో తెలిస్తేనే అది నిలబడుతుంది.ఈ విషయంలో చంద్రబాబు ది బెస్ట్ అని విశ్లేషకులు అభిప్రాయపడతారు.రాజకీయాల్లో ఉన్నవారు మాటను పొదుపుగా వాడాలి. సమయస్ఫూర్తిగా మాట్లాడాలి.పరిస్థితులకు తగ్గట్టు మాట్లాడాలి. ఈ విషయంలో చంద్రబాబు బెటర్ అనేది మెజారిటీ విశ్లేషకులు అభిప్రాయం. ఎక్కడ ఎలా మాట్లాడాలో ఆయనకు తెలుసు. ఏ విషయం పై ఎలా స్పందించాలో కూడా బాగా తెలుసు. అందుకే సుదీర్ఘకాలం రాజకీయాల్లో రాణించారు. ఎన్ని రకాల ఒడిదుడుకులైనా నిలబడగలిగారు. పార్టీని నిలబెట్టుకోగలిగారు. అయితే ఈ విషయంలో జగన్ ఫెయిల్యూర్ అయ్యారు. చిన్న వయసులోనే ఏపీ ప్రజలు ఆయనకు పెద్దరికాన్ని అప్పగించారు. ప్రజలిచ్చిన గౌరవాన్ని జగన్ మాత్రం తనకు తానుగానే పాడు చేసుకున్నారు. అయితే ఆ పెద్దరికాన్ని నిలబెట్టుకునే స్థితిలో కూడా జగన్ లేరు. ఒక్క మాటలో చెప్పాలంటే నాడు కెసిఆర్ ను అనుసరించినట్టే.. నేడు కూడా ఫాలో అవుతున్నారు. ప్రజలు



అంతా గమనిస్తున్నారు. ప్రజలకు తెలుసు కూడా. ఎవరిని ఎక్కడ పెట్టాలో కూడా వారికి తెలుసు. అందుకే తెలంగాణ సమాజంలో కేసీఆర్ ఏకాకి అయ్యారు. ఏపీ సమాజంలో జగన్ అధికారానికి దూరమయ్యారు. అక్కడ కెసిఆర్ ను విడిచిపెట్టి సొంత పార్టీ నేతలే బయటకు వెళ్తున్నారు. ఏపీలో మాత్రం జగన్ పార్టీకి చెందినవారు లోలోపల కలహాలతో కాలం గడుపుతున్నారు. అధికార కూటమి పార్టీలు తలుపు తెరిచిన మరుక్షణం.. చేరిపోయేందుకు వైసిపి నేతలు రెడీగా ఉన్నారు. అంటే అక్కడ కెసిఆర్ కు ఎదురైన దుస్థితి.. త్వరలో జగన్ కు సైతం ఎదురు కాబోతుందన్నమాట.ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చి దాదాపు రెండు నెలలు సమీపిస్తోంది. అధికారపక్షం పాలన ప్రారంభించింది. ప్రతిపక్ష హోదా దక్కని వైసిపి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన పరిస్థితి ఉంది. కానీ ఇటీవల జరిగిన ఏ ఒక్క పరిణామంపై జగన్ స్పందించిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో 10 రోజులుగా ఓ వివాదం హార్ట్ టాపిక్ గా మారింది. వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి కేంద్రంగా.. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి వ్యవహారం తెరమీదకు వచ్చింది. ఆమెకు పుట్టిన బిడ్డ విషయంపై చెలరేగిన వివాదం పై స్పందించిన సాయి రెడ్డి.. మీడియా పై తన అక్కసును వెళ్ళగక్కారు. అయితే ఈ వివాదం జఠిలమవుతోంది. ఒక పార్టీ అధినేతగా జగన్ దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఇక ప్రకాశం జిల్లా వైసీపీలో సరికొత్త వివాదం నడుస్తోంది. బాలినేని శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మధ్య గట్టి ఫైట్ నెలకొంది. దీనిపై స్పందించాల్సిన అవసరం జగన్ పై ఉంది. లేకుంటే ప్రకాశం జిల్లా ఉదంతాన్ని ఉదాహరణగా తీసుకొని అన్ని జిల్లాల్లో.. వైసీపీలో విభేదాలు తలెత్తే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన అవసరం జగన్ పై ఉంది. అందుకు సంబంధించిన ఘటనలు కూడా వరుసగా జరుగుతున్నాయి. పిల్లలపై అఘాయిత్యాలు జరిగాయి. అత్యాచార యత్నాలకు తెగబడ్డారు. వీటిని ఖండించాల్సిన అవసరం ఒక పార్టీ అధినేతగా జగన్ పై ఉంది. కానీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు కనుక.. స్పందించలేను అన్నట్టు ఉంది జగన్ వ్యవహార శైలి. తాంబూలాలు ఇచ్చేశాం తన్నుకు చావండి అన్నట్టు ఉంది ఆయన వైఖరి.ఇలానే కొనసాగితే మాత్రం ఏపీ ప్రజల్లోనే కాదు.. సొంత పార్టీలోను కూడా జగన్ పలుచన కావడం ఖాయం.

# ఒంటరి మహిళ హత్య

## ముగ్గురు అరెస్టు

పెద్దపల్లి: తీసుకున్న అప్పు తీర్చలేక ఒంటరిగా ఉన్న ఓ మహిళను హత్య చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ.... ఈనెల 8న ముత్తారం మండలం పారుపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో ఓ మహిళ మృతదేహం లభ్యం అయిందని , దానిపై లోతైన విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ కు చెందిన రజిత అనే మహిళ అదే గ్రామానికి చెందిన పెరుక రాజేశ్వరి దగ్గర లక్షా యాభై వేల రూపాయలు అప్పుగా తీసుకుంది. గత కొంతకాలంగా రాజేశ్వరి తన డబ్బులు తనకు ఇవ్వమని రజిత పై ఒత్తిడి తీసుకువచ్చింది. దీంతో రజిత ఆమె భర్త తో పాటు వీరి దగ్గర జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్న మరో వ్యక్తి ముగ్గురు కలిపి పథకం ప్రకారం రాజేశ్వరిని హత్య చేశారు. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తామని రాజేశ్వరిని ఈనెల 5వ తేదీన రజిత తన ఇంటికి పిలిచి రాజేశ్వరి గొంతు నులిమి హత్య చేసి గోనెసంచిలో మూటకట్టి సాయంత్రం అయ్యాక పారుపల్లి సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో పడవేశారు. ఈనెల 8వ తేదీన పారుపల్లి సమీపంలోని వ్యవసాయ బావిలో లభ్యమైన గుర్తుతెలియని మహిళా మృతదేహం పైన పోలీసులు విచారణ జరిపి నిందితులను పట్టుకున్నారు. ముగ్గురు నిందితులు రాజేశ్వరిని హత్య చేసిన అనంతరం రాజేశ్వరి ఒంటిపై ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు సైతం తీసుకొని అమ్ముకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మాదిగలను అణిచివేస్తున్న రేవంత్ రెడ్డి

## మాజీ మంత్రి మోత్కుపల్లి

పెద్దపల్లి: మాదిగలను సీఎం రేవంత్ రెడ్డి అణిచివేస్తున్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆరోపించారు. మాదిగ శక్తి ఆద్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధి సమావేశాన్ని పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. మాదిగ శక్తి సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం, హై కోర్టు అడ్వకేట్ ఎస్. శరత్ కుమార్, తెలంగాణ ఉద్యమ కారులు, సీనియర్ పాత్రికేయులు తెలంగాణ విఠల్ హాజరై మాట్లాడారు. మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఒక్క మాదిగలనే కాకుండా బీసీలకు అందవలసిన రాజకీయ వాటాను దక్కకుండా చేస్తున్నాడని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ మాదిగలను విస్మరించాడని యావత్తు మాదిగలందరు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే ముఖ్య మంత్రి అయినంక 80 లక్షల జనాభా కలిగిన మాదిగ జాతిని రాజకీయంగా రేవంత్ రెడ్డి బొంద పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వ్డ్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా మాదిగలకు ఇవ్వలేదని, కేవలం వారి కులపోల్లకే అత్యధిక శాతం టిక్కెట్లను ఇచ్చి బిసిలకు అన్యాయం చేశారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగలకు అన్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని, దీన్ని యావత్తు మాదిగలు మరచిపోరని మాదిగ శక్తి ద్వారా తెలంగాణ మాదిగలందరిని ఏకం చేస్తున్నామని, బాధ్యత సురేందర్ సన్నీదేనని నరసింహులు అన్నారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ పెద్దపల్లిలో రెండు పోటీ సదస్సులు



పెట్టడం వెనుక ఎవరి హస్తం ఉన్నదో మాదిగలు గ్రహించాలని, కలసి ఉండే మాదిగలను విడదీయడానికి రాజకీయ నాయకులు కుట్రలు చేస్తారని ఆ కుట్రలకు మాదిగలు బలి కావద్దని అన్నారు. ఇంకా ఎన్ని మీటింగులు పెట్టినా సరే పెద్దపల్లి మాదిగలందరినే కాకుండా రెండు రాష్ట్రాల మాదిగలను ఏకం చేయవలసిన బాధ్యత సురేందర్ మాదిగదన్నారు. విఠల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలకు రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తవలసిన అవసరం ఉన్నదని అన్నారు. కేసీఆర్ మోసం చేసిండనే మాదిగలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను అన్యాయం చేశాడని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాదిగ జాతికి ఒక్క టిక్కెట్టు ఇవ్వకుండా ఒక్క మాదిగను కూడా పార్లమెంటుకు పోకుండా చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని ఆరోపించారు. మేమెప్పుడూ మాదిగల పక్షాన నిలబడతామని కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి తప్పకుండా పడుతుందని అన్నారు. హై కోర్టు అడ్వకేట్ శరత్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగలకు న్యాయంగా దక్కవలసిన రాజకీయ రిజర్వేషన్లను వెంకటస్వామి కుటుంబమే తన్నుకు పోతొందని, దీనికి రేవంత్ రెడ్డి సహకరించారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పినపాటీ రజిని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి రవి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, నియోజక వర్గ అధ్యక్షులు తాళ్ళపెల్లి అంజయ్య, నాయకులు కొమ్ము ప్రవీణ్ బాబు, మడిపెల్లి మొగిలి, బోటుకు రమేష్ బాబు, అక్క పాక తిరుపతి, డాక్టర్ శరత్ బాబు, వివేక్ పటేల్, తాళ్ళ పెల్లి రమేష్, బానోత్ సంజీవ్ నాయక్, మీసాల సాయిలు, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నేటమట్టమయిన ఇల్లు

## రోడ్డున పడ్డ అక్కాచెల్లెళ్లు

మంథని: మూడు రోజులుగా కురిపిస్తున్న వర్షాలకు మంథని పట్టణంలోని బోయిన్ పేటలో ఓ ఇల్లు నేలమట్టమయింది. ఆ ఇంట్లో నివసిస్తున్న తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు అక్క చెల్లెల్లు గూడు లేని వారిగా మిగిలారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేటలో నివాసం ఉంటున్న కుంట సందీప, సమ్మక్క అనే ఇద్దరు అక్క చెల్లెల్లు ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉండి శబ్దాలు రావడంతో హుటాహుటిన ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఈరోజు తెల్లవారుజామున ఆ ఇల్లు నేలమట్టం అయింది. సందీప, సమ్మక్కనే ఇద్దరు యువతుల చిన్నతనంలోనే అనారోగ్యంతో వారి తల్లిదండ్రులు ఒకరి తర్వాత ఒకరు మృతి చెందారు. చిన్ననాటి నుంచి వారు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇప్పటికీ ఇద్దరు అక్క చెల్లెల్లు జీవనోపాధి కోసం చెరో పని చేసుకుంటూ ఉండగా గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు వారు నివసిస్తున్న పాత పెంకుటిల్లు కాస్త నేలమట్టం కావడంతో గూడు లేని అనాథలుగా మిగిలారు. విధి చిన్ననాడే తల్లిదండ్రులను దూరం చేయగా, ప్రకృతి నీడ లేకుండా చేయడంతో వారి రోదనలు మిన్నంటాయి. ప్రభుత్వం ఆదుకోవాలని, కట్టుకోవడానికి బట్టలు లేవని, తినడానికి తిండి లేదని రోడ్డు మీద పడ్డ అక్క చెల్లెల్లు వేడుకుంటున్నారు.

# ఆసుపత్రిలో రోగి మృతి

## బంధువుల అందోళన

ఖమ్మం: ఖమ్మం ఆరోగ్య ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యంతో శంకర్ నాయక్ అనే వ్యక్తి మృతి చెందాడు. కామేపల్లి, బర్లగూడెంకు చెందిన బాణోత్ శంకర్ నాయక్ జ్వరంతో రాత్రి ఆరోగ్య ఆసుపత్రిలో చేరాడు. డాక్టర్లు శంకర్ నాయక్ కు సరైన వైద్యం ఆదించకపోవడంతో మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. రాత్రి నుంచి ఉదయం వరకు శంకర్ నాయక్ వైద్యం అందిస్తున్నామని మమ్మల్ని లోనికి వెళ్ళనియలేదని ఆరోపించారు. శంకర్ నాయక్ మృతదేహాన్ని చూడటానికి ఆసుపత్రిలోకి బంధువులను వెళ్లనివ్వనిలేదు. రోగి బంధువులు ఆసుపత్రిలోకి వెళితే తమను బయటకు ఈడ్చి వేశారనీ అవేదన వ్యక్తం చేసారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఆసుపత్రి ముందు పోలీసులు భారీగా మోహరించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## ప్రజలకు మెరుగైన సత్వర వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

సోమవారం ప్రజావాణి కార్యక్రమం తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆర్డిఓ నరసింహారావు, సంబంధిత అధికారులతో కలిసి (గ్రీవెన్స్) నిర్వహించారు ,తొర్రూరు డివిజన్ పరిధిలోని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ సంబధిత శాఖల అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు,

తొర్రూరు మండలం, అమ్మపురం గ్రామానికి చెందిన చింతకుంట్ల విజయ, తమ వ్యవసాయ భూమి సర్వే నెంబర్లు తప్పుగా పడ్డాయని వాటిని సరి చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు, తొర్రూరు గ్రామం, మండలం కు చెందిన సర్వే బిక్షపతి, తమ యొక్క భూమి రికార్డులలో తక్కువగా నమోదు అయినందున సర్వే చేసి సరి చేయగలరని దరఖాస్తు చేశారు, వంతడుపుల గ్రామం, నరసింహుల పేట మండలం, కు చెందిన ఐనాల వెంకటనర్సు, తమభూమి ఎస్సారెస్పీ కాల్వ క్రింద పోయిందని ఇప్పటివరకు నష్టపరిహారం డబ్బులు రాలేదని ఇప్పించుటకు దరఖాస్తు చేసియున్నారు,

మున్సిపల్ చైర్ పర్సన్ మంగళ పెల్లి రామచంద్రయ్య, తొర్రూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం డంపింగ్ యార్డ్ కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించుటకు కోరియున్నారు, తొర్రూరు డివిజన్ పరిధిలో పూర్తయిన



రెండు పడకల గదుల ను కేటాయించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని తొర్రూరు జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, దరఖాస్తు చేసి ఉన్నారు, అధికముగా భూ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు వచ్చాయని, మొత్తం కలిపి (50) దరఖాస్తులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చాయని, అట్టి దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు, అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, తొర్రూర్ పురపాలక సంఘం పరిధిలో అంతర్గత పనులు, సానిటేషన్, బిల్డింగ్ పర్మిషన్, పన్నుల వసూలు, పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలనీ ప్రతివారం మున్సిపల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు, డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉంటూ నిత్యం ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలని, రైతు రుణమాఫీ పథకం అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు, అనంతరం తొర్రూరు ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి ఆరా తీశారు, ఓపి పేషెంట్లకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ లోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్స్ వార్డ్స్, ఫార్మసీ, లను స్వయంగా పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని, విధులలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం తనిఖీ చేసి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి అక్కడికి వచ్చిన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం సూచించిన పథకాల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎడిఎ శోభన్ బాబు, అన్ని విభాగాల డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నేలకూలిన భారీ వృక్షం

హైదరాబాద్: కూకట్పల్లిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి బాలాజీ నగర్ లో ఓ భారీ వృక్షం కూలీ రోడ్డుపై పడింది. సమయానికి సమీపంలో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. నేల కూలిన వృక్షాన్ని తరలించాలని స్థానికులు జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం అందించారు. ఇప్పటికే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు నేలకూరదుకు సిద్ధంగా ఉన్న వృక్షాలను తొలగించాలని ముందుగా తెలిపినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి చిన్నచిన్న ఘటనలు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ముందస్తుగా ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలను భవనాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# నా అప్లికేషన్లు చెత్తబుత్తలో వేశారా..?

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సడెన్‌గా ఒక మాజీ పోలీస్ అధికారి పేరు తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఆ ఉద్యోగిని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోవడంతో పాటు.. ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఆమె ఆచూకీ తెలుసుకుని..సీఎంను కలవాలంటూ మాజీ డీఎస్పీ నళినికి కబురు పంపారు. నేరుగా సీఎం పిలవడంతో ఆమె రేవంత్‌రెడ్డిని కలిశారు. నళినికి పోలీస్ శాఖలో గతంలో ఆమె పనిచేసిన హోదాకు తగ్గకుండా ఉద్యోగం ఇచ్చేందుకు ప్రతిపాదించగా. నళిని తిరస్కరించారు. ప్రస్తుతం ఆమె అధ్యాత్మిక మార్గంలో ఉన్నానని, ఉద్యోగం చేసుందుకు తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. పోలీస్ ఉద్యోగానికి అవసరమైన ఫిట్‌నెస్‌తో తాను లేనని చెబుతూ. ప్రభుత్వం సహాయం చేయాలనుకుంటే వేద విద్య ప్రచారం కోసం సహాయం చేయాలని అడిగారు. దీనికి సంబంధించి రెండు వినతిపత్రాలను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. నళిని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దాదాపు 7 నెలలు అవుతున్నా. ఆమె చేసిన వినతులపై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఆమె మరోసారి ప్రభుత్వానికి లేఖ రాశారు. కొంచెం ఘాటైన పదాలను ఉపయోగిస్తూ ఆమె లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

నళిని రాసిన లేఖ ఇదే. ప్రభుత్వానికి తాను అందించిన వినతిపత్రాలపై సానుకూల స్పందన రాకపోవడంతో సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఆమె ఒక పోస్టు పెట్టారు. తనను పీఆర్ స్టంట్ కోసం వాడుకొని వదిలేశారని మాజీ పోలీస్ అధికారి నళిని ఆవేదన వ్యక్తం చేశారు. యాచకులకు ఇచ్చిన విలువ కూడా తనకు రేవంత్ ప్రభుత్వంలో ఇవ్వడంలేదన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కొలువుకు ఎక్కగానే తనకు ఎక్కువ ప్రచారం కల్పించారని. ఇప్పుడేమో చప్పుడే చేస్తలేదని నళిని పోస్టులో పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరిగిన సందర్భంలోనూ నా వూసే ఎత్తకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇంతకీ తన రెండు దరఖాస్తులు బల్ల మీదనే ఉన్నయో లేక చెత్త బుట్టలోకి పోయినవో అనే అనుమానం కలుగుతుందన్నారు. సీఆర్వో, ఓఎస్డీకి ఓ లేఖ రాశానంటూ ఆమె ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నారు.

తీవ్ర ఆవేదన.. చిన్నప్పుడు అడుక్కుంటూ ఎవరైనా ఇంటి ముందుకు వస్తే. ఇంట్లో చల్లన్నం లేకపోతే పైకి వెల్లవయ్య అని మెల్లగా చెప్పేవాళ్లమని. కనీసం అలాంటి మర్యాద అయినా తనకు ఇస్తారేమో చూడాలని పేర్కొన్నారు. తాను చాలా ఏళ్లుగా ఎవ్వరినీ కలవలేని. ఉద్యమం చేసేటప్పుడే తనకు చాలా విషయాలు అర్థం అయ్యాయని చెప్పారు. ఒక నెలలో తన పిటిషన్‌పై విచారణ పూర్తి చేస్తారని భావించానని. ఏడు నెలలు పూర్తైనా ఎటువంటి స్పందన లేకపోవడంతో. రిమైండ్ లెటర్ రాయాల్సి వచ్చిందని నళిని తెలిపారు. సచివాలయం చుట్టూ తిరిగేంత సమయం, ఓపిక తన వద్ద లేవనే విషయాన్ని రేవంత్ రెడ్డిని కలినప్పుడే చెప్పానని నళిని తెలిపారు.

# జలపాతాన్ని సందర్శించకుండా హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు

## పెద్దపల్లి ఏసిపి కృష్ణ

పెద్దపల్లి: నిరంతర వర్షపాతం దృష్ట్యా పెద్దపల్లి, బసంత్ నగర్ ఎస్సైలు, పెద్దపల్లి సీఐ కృష్ణతో కలిసి పెద్దపెల్లి ఏసిపి కృష్ణ పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ పరిధిలోని గౌరిగుండాల జలపాతం, పెద్దబొంకూర్, దస్తగిరిపల్లి, కొత్తపల్లి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. స్థానిక ప్రజలను వర్షపాత పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. అనంతరం నిరంతర వర్షపాతం కారణంగా జలపాతాన్ని సందర్శించకుండా వార్నింగ్ ఫ్లెక్సీలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసిపి కృష్ణ మాట్లాడుతూ అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని, చేపలు పట్టడానికి వెళ్లకూడదని, అదేవిధంగా తడిగా ఉన్న కరెంటు స్తంభాలను ముట్టుకోకూడదని, వాటర్ ఫాల్స్ సందర్శకులు ఎవరూ కూడా ఈ సమయంలో వాటర్ ఫాల్స్ సందర్శనకు రాకూడదని తెలియజేశారు. ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే వెంటనే 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వలని ఏసిపి కృష్ణ గ్రామస్తులకు తెలియజేశారు.

